
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 29, సెప్టెంబర్ 2025 16 పేజీలు





## భువనేశ్వరీ దేవిగా అమ్మవారి దర్శనం

12లో...



# పదవులపై ఆశలు తుంచిన.. రిజర్వేషన్లు

- రిజర్వేషన్లతో ఆశలు తారుమారు
- రాజకీయ భవిష్యత్తుపై సమాలోచనలో పడ్డ నాయకులు
- రిజర్వేషన్ల ప్రకటనతో బోల్తా కొట్టిన వ్యూహాలు
- తప్పిన నాయకుల అంచనాలు
- వద్దురా నాయన ఈ రాజకీయాలు అంటున్న నాయకులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ ప్రభుత్వము జీవో నెంబర్ 9 జారీ చేయడం, ఈ నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, జిల్లా పరిషత్ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రతిపాదించడం ఆశా వాహులను తీవ్ర నిరాశకు గురిచేసింది. రాష్ట్ర హైకోర్టులో రిజర్వేషన్ల విషయమై జారీచేసిన జీవోపై విచారణ కొనసాగుతున్నప్పటికీ ఎన్నికల సంఘం ప్రకటించిన

2 లో..



# రూ. కోట్లు వెచ్చించినా కొరవడిన.. పర్యవేక్షణ

- నిధులు ఉన్నా ముందుకు రాని గుత్తేదారులు
- ఏళ్లు గడిచిపోతున్నా ముందుకు సాగని సబ్ స్టేషన్ నిర్మాణాలు
- స్థల సేకరణకే పరిమితం అవుతున్న కొన్ని సబ్ స్టేషన్లు
- 16 సబ్ స్టేషన్ మంజూరు అవుతే మూడు ప్రారంభం
- యాదాద్రి భువనగిరి జిల్లాలో సబ్ స్టేషన్ల నిర్మాణాలకు 48.37 కోట్లు మంజూరు
- జిల్లాలో గణనీయంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ ఖజానాకు చేరుతున్న భారీ ఆదాయ వనరులు

భువనగిరి, ప్రభాతవార్త

రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో పరిశ్రమలో నెలకొల్పేందుకు పారిశ్రామికవేత్తలు యాదాద్రి భువనగిరి జిల్లాపై దృష్టి పెట్టారు.. రోజురోజుకు ఈ జిల్లాలో పరిశ్రమలు పెరిగిపోతున్న తరుణంలో వాటికి ఉపయోగిస్తున్న విద్యుత్ సరఫరా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సబ్ స్టేషన్లు లేకపోవడంతో తరచు

2 లో..



2వ పేజీలో..

# ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ

- ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల
- జలాశయం నీటిమట్టం 585.80 అడుగులు
- రిజర్వాయర్‌కు ఇన్ ఫ్లో 5,88,580 క్యూసెక్కులు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త
సెప్టెంబర్ 28

నాగార్జున సాగర్ జలాజయానికి ఉరకలేస్తున్న కృష్ణమ్మ ఎగువ ప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా కృష్ణమ్మ ప్రవహిస్తున్నది ఆదివారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 5,88,580, క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది, ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 5,45,884,క్యూసె క్కుల నీరు,విడుదల చేస్తున్నారు,ఇందులో 2 గేట్లు 20 అడుగులు,24,గేట్లు15 అడుగుల ఎత్తు విడుదల చేశారు,జలాశయం పూర్తిస్థాయి

## పదవులపై ఆశలను తుంచిన రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి..)

రిజర్వేషన్లు మాత్రం ఆశావాహులకు మింగుడు పడటం లేదు. కొందరు నాయకులు వివిధ పార్టీలలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తూ స్థానిక సంస్థల్లో పోటీ చేసి పదవులను దక్కించుకోవాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ రిజర్వేషన్లు ప్రకటించగానే చూసిన ఆశావాహులు ఒక్కసారిగా ముక్కుపై వేలేసుకున్నారు. అంచనాలు, పరిస్థితులు ఆశావాహులను రిజర్వేషన్లు తారుమారు చేశాయి. ఆ ముఖ్యంగా జనరల్ కేటగిరి కి చెందిన ఆశావాహుల పరిస్థితి అయోమయంలో పడింది. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలో పార్టీలను అంటిపెట్టుకొని అంతో ఇంతో ఖర్చు పెట్టుకుని అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తూ రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఆశించిన వారు డీలా పడిపోయారు. ప్రస్తుతము ప్రకటించిన రిజర్వేషన్లు అమలు చేస్తే పరిస్థితి ఏంటని ఆలోచనలో పడ్డారు. పరిస్థితులు అనుకున్నామని జరగవు అన్ని. అనుకోలేదని ఆగవు కొన్ని.. జరిగేవన్నీ మంచికని.. అనుకోవడమే మనిషి పని.. అనుకొని తీరాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఆశల పల్లకిలో ఊరేగుతున్న నాయకులది.. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి.. మాకు పదవులను తీసుకొస్తాయి.. అని ఆశలు పెట్టుకున్న నాయకులను రిజర్వేషన్లు కోలుకోని దెబ్బతీశాయి. దీనితో తలచినదే జరిగినదా..దైవం ఎందులకు.. జరిగినదే తలచితివా.. శాంతి లేదు నీకు.. అన్నట్టుగా పరిస్థితి మారింది. జనరల్ కేటగిరిలో ఆశలు పెట్టుకున్న వారిని బీసీ కేటగిరీ దెబ్బతీస్తే, బీసీ కేటగిరిలో ఆశలు పెట్టుకున్న వారిని ఎస్సీ, ఎస్టీ కోటాలు దెబ్బతీశాయి. దీంతో అనుకున్నదొక్కటి.. అయినది ఒక్కటి.. బోల్తా కొట్టావులే బుల్బుల్ పిట్ట.. అన్నట్టుగా తయారైంది బెడిసి కొట్టిన నాయకుల వ్యూహం. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే వ్యూహాలు రచించుకొని గ్రామీణ ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు చేస్తూ ఆర్థికంగా జేబులోంచి ఖర్చు పెడుతూ ప్రజల్లో తమ ప్రతిష్టను నిలబెట్టుకోవడం ఒకవైపు.. అగ్ర నాయకుల చుట్టూ తిరుగుతూ వారి కనుసన్నల్లో ఉంటూ వారికి పగలు రాత్రి ఊడిగం చేస్తూ టికెట్ల విషయంలో తేడా రాకుండా చూసుకోవడం మరోవైపు.. అంతా సవ్యంగానే జరిగిన రిజర్వేషన్లకు దగ్గరికి వచ్చేసరికి అంతా తారుమారైయింది.. దీనితో కలయిదని.. నిజమిదని తెలియదులే బ్రతికింతేనులే.. అన్న చందంగా మారింది ఆశావాహుల పరిస్థితి. ఎవరికి ఎవరు ఈ లోకంలో ఎవరికి ఎరుక.. ఏ దారి ఎటు పోతుందో ఎవరినీ అడగక.. అన్న రీతిలో కేటగిరీలు తారుమారు అయ్యాయి. దీనితో ఆశలు గల్లంతయ్యాయి. ఎగ్జాంపుల్‌గా చెప్పుకోవచ్చు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల లో పరిస్థితి ఇది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో రిజర్వేషన్లపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల్లో చర్చ ప్రారంభమైంది. తమ రాజకీయ భవిష్యత్తుపై సమాజంలో పద్దారు.వివిధ నియోజకవర్గాలలో ఊహించని విధంగా ఆశావాహులకు రిజర్వేషన్ గండి కొట్టింది అని చెప్పవచ్చు.....ఇక్కడ ఇప్పటికే ఎన్నో ఆశలు పెట్టుకున్న ఇతర కేటగిరీల నాయకులు చిలక ఏ తోడు లేక ఎటేవమ్మ ఒంటరినడక.. తెలిసి అడుగేసినావే ఎడారింటి ఆశల వెనుక.. అని పాడుకోవాల్సి వస్తుంది. విఫలమైన పదవి ప్రేమ ఒక విధంగా చెప్పాలంటే పదవిని కూడా నాయకులు ప్రేమిస్తారు.. పదవి చేపట్టాలని కోరుకుంటారు.అందుకే ఆ అవకాశం కోల్పోయినప్పుడు.. అవకాశం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నప్పుడు.. నేనొక ప్రేమ పిపాసిని.. నీవు ఒక ఆశ్రమ వాసివి.. నా దాహం తీరనిది.. నీ హృదయం కరగనిది.. అంటూ విషాద గీతాలు పాడుకోవాల్సి వస్తుంది. తమకు పదవి రావాలని ఎంతోకాలంగా పూజలు చేస్తూ దేవుళ్లను మొక్కిన నాయకులు పొరబడితివో.. పగబడితివో.. పోతే పోనీ అనుకుంటివో.. ఓ బ్రహ్మయ్య.. తప్పు నీ దయ.. అంటూ దేవుడికి మొరపెట్టుకుం టున్నారు.. ఇదే ఇదే జీవితం.. సుఖదుఃఖాల సంగమం.. దీనికి ఏది ఆది అంతం.. నీకు నువ్వే జీవితాంతం.. అని తమకు తాము నచ్చ చెప్పుకుంటున్నారు. ఇక వీళ్ళకి అవకాశం రాకపోవడం అంటే ప్రత్యర్థులకు పండగే.. అందుకే వీరి వైఫల్యక నాకోసమే ఎదురు చూసే ప్రత్యర్థులు భలే మంచి రోజు.. పసందైన రోజు.. వసంతాలు పూచేనేటి రోజు.. అంటూ సరదాగా పండుగ చేసుకుంటున్నారు.. సొంత పార్టీలో ఉన్న, బయటి పార్టీలో ఉన్న ఈ ప్రత్యర్థి గణాలు ఆనందంగా పార్టీలు చేసుకుంటున్నాయి..

రిజర్వేషన్ల దెబ్బతో ఆశ నిరాశల ఆరాటం.. చీకటి వెలుగుల చెలగాటం.. అయినా పదవ ప్రయాణం.. అంటూ సాగే నాయకులకు చెప్పేది ఒకటే.. ఆగాధమగు జల నిధిలోన ఆణిముత్యం ఉన్నటులే శోకాలా మడుగున దాగి సుఖమున్నదిలే.. అన్న శ్రీశ్రీ పాటను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి.. మీకు ఒక రోజు వస్తుంది.. పదవుల వెలుగులు తెస్తుంది.. ప్రజా విజయం లభిస్తుంది.. కావలసిందల్లా ఓర్పు.. రాజకీయ నేర్పు.. అంతే.. పగబట్టింది ఎవరు..?దాదాపు ఎన్నికల్లో పోటీ చేస్తామని తలచిన నాయకులకు ఇప్పుడు రిజర్వేషన్లు మెడకు చుట్టుకున్నాయి. ఎలాగైనా పోటీ చేసి గెలవాలని ఎంతోకాలంగా హార్థికంగా వెనకాడకుండా ఎంతో ఖర్చు చేసి నాయకులకు ఊడిగం చేసి వారు చెప్పిందల్లా విన్న తర్వాత ఇప్పుడు రిజర్వేషన్ ప్రక్రియ తారుమారు చేసేందని ఆశావాహులు సతమతం అవుతున్నారు. అసలు ఇది ఎవరి పొరపాటు ఏమీ ఈ గ్రహ పాటు తెలియడంలేదని, విధి మాపై పగబట్టిందా లేక నాయకులు బడాస్థాయిలో పగ పట్టారా ? తెలుసుకోలేక చస్తున్నారు. పదవిపై వ్యామోహం పెంచుకున్న వారు ఇప్పుడు రిజర్వేషన్ లేదని తెలుసుకొని చతికిల పడుతున్నారు. వద్దురా నాయన ఈ రాజకీయం అని అనుకుంటున్నారు. ఏమి చేస్తే ఏం లాభం దిమాక్ ఖరాబ్ అంటున్నారు. ఇన్ని నెలల పాటు అనేక తంటాలు పడి ఎన్నో చాకిరీలు చేస్తే ఇప్పుడు పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని,వద్దురా నాయన ఈ రాజకీయాలు అంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 235 ఎంపీటీసీలు, 23 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 33 జెడ్పీటీసీలు 868 గ్రామపంచాయతీలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటిసిలు 178 ఎంపీటీసీలు, 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. రిజర్వేషన్లన్నీ ఖరారు కావడంతో కోర్టులో విచారణ పూర్తయిన తర్వాత ఇవే రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే తమ పరిస్థితి ఏంటి అని ఆశావాహులు అంటున్నారు. ఇంతకాలం పార్టీ జెండాను మోసి ప్రజా సమస్యల పరిష్కారానికి విచ్చేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు అహర్నిశలు శ్రమించి చివరకు తామా పోటీ చేయాలనుకునే సరికి రిజర్వేషన్లు అనుకూలంగా లేకపోవడంతో ఏమి పాలుపోని స్థితిలో ఉండిపోయారు.

ఇక జరగబోయే రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. ఎన్నికల సంఘం జారీచేసిన జీవోలు, మార్గదర్శకాల ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసామని అధికార యంత్రాంగము పేర్కొంటుంది. రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో సమావేశాలు ఏర్పాటు చేసి లాటరీ పద్ధతిలో మహిళల రిజర్వేషన్లు ప్రకటించారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో నిర్వహించిన సమావేశాలలో రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటించినప్పటికీ ఎందుకు ఇలా జరిగిందో ఆశావాహులకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఎంతోకాలంగా పదవులపై వ్యామోహాన్ని పెంచుకున్న వారికి రిజర్వేషన్లు తుంచినట్లు చేసింది. రాజకీయాలంటేనే మనకెందుకురా నాయనా అనే పరిస్థితి, ఆలోచనలు రాజకీయ నాయకుల్లో తలెత్తుతున్నాయి.

## కోట్లు వెచ్చించినా కొరబడిన అధికారుల పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

విద్యుత్ అంతరాయం తలెత్తుతుంది. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో బొమ్మలరామారం ,తుర్కపల్లి ,భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్ ,భూదాన్ పోచంపల్లి ,బీబీనగర్ ,వలిగొండ తదితర మండలాల్లో పరిశ్రమలు నెలకొల్పేందుకు పారిశ్రామికవేత్తలు కోట్లాది రూపాయలు వెచ్చించి పరిశ్రమలను స్థాపిస్తున్నారు. దీంతో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉపాధి లభించడంతోపాటు ప్రభుత్వ ఖజానాకు వారి ఆదాయం వచ్చి చేరుతుంది. ప్రస్తుతం జిల్లాలో 421 గ్రామపంచాయతీలకు,259 గ్రామాల పరిధిలోని 4,54,276 మంది వినియోగదారులకు 96 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ల నుంచి విద్యుత్ సరఫరా అందుతుంది.

### లో వోల్టేజి సమస్య పరిష్కారానికి మంజూరైన నిధులు ఇవే..

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో వివిధ మండలాల్లో నెలకొన్న వోల్టేజీ విద్యుత్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం 16 సబ్ స్టేషన్ల నిర్మాణాలకు సుమారుగా రు.48.37 కోట్ల నిధులను మంజూరు చేసింది .ఇందులో ఇప్పటికే జిల్లాలో మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో రూ.2.37 కోట్ల నిధులతో చేపట్టిన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయి ఇటీవలనే ప్రారంభించడం జరిగింది. అదే మోట కొండూరు మండలం మాటూరు గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి 2.54 కోట్లు ,రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో 3.37 కోట్లతో ,బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో 2.78 కోట్లతో ,గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో 3.53 కోట్లతో ,ఆత్మకూరు మండలం కొరటికల్ గ్రామంలో 3. 08 కోట్లతో, తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో 3.46 కోట్లతో, యాదగిరిగుట్ట మండలంలో మాసాయిపేట గ్రామంలో 2.62 కోట్లతో, అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో 3.43 కోట్లతో, రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో 3. 62 కోట్లతో, బొమ్మలరామారం మండలం ఎనుగంటి తండ గ్రామంలో 3.05 కోట్లతో, సంస్థ నారాయణపురం మండలం లోని లచ్చమ్మ గూడెం గ్రామంలో 2.37 కోట్లతో ,ఇదే మండలంలోని చిమ్మిరాల గ్రామంలో 2.99 కోట్లతో ,చౌటుప్పల్ మండలం శేరిల్ల గ్రామంలో 2.67 కోట్లతో, పోచంపల్లి మండలం దోతి గూడెం గ్రామంలో 2.58 కోట్లతో, వలిగొండ మండలం నర్సాపురం గ్రామంలో 3.52 కోట్లతో ,పోచపల్లి మండలం వంకమామిడి గ్రామంలో 2.67 కోట్లతో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. ఇందులో సంస్థన్ నారాయణపురం మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామంలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు చౌటుప్పల్ మండలం శేరిల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో వాటి పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ ఓవర్లోడ్ సమస్యకు పరిష్కారం చూపించినట్లయింది. మిగిలిన వాటిలో కొన్ని పనులు వివిధ దశలో ఉన్నట్లు, మరికొన్ని గుత్తేదారుల ఒప్పందంలో ఉన్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల తయారు చేసుకున్న గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

### దశాబ్దం కాలం గడిచిపోతున్న స్థల సేకరణకే పరిమితం..

లోవోల్టేజ్ విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణాలకు పచ్చ జెండా ఊపింది. వీటి నిర్మాణాలకు కోట్ల రూపాయల మంజూరు అవుతున్న నేటికి అనేక ప్రాంతాల్లో స్థల సేకరణకే పరిమితం అవుతున్నా యన్న విమర్శలు సైతం లేకపోలేదు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో దశాబ్ద కాలం కింద 33 / 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేశారు.

నేతలు మారుతున్న ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదు. నేటికీ ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు స్థల సేకరణకే పరిమితమైనట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇదే పరిస్థితి జిల్లాలో మరికొన్ని సబ్ స్టేషన్ల నిర్మాణాల్లో ఉన్నట్లు తెలుస్తుంది.యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం 16 సబ్ స్టేషన్ల నిర్మాణానికి రూ.48.37 కోట్లు మంజూరు చేసినప్పటికీ, గుత్తేదారుల నిరక్ష్యం, స్థల సేకరణ సమస్యలు, అధికారుల పర్యవేక్షణ లోపాల కారణంగా ఈ ఈ నిర్మాణాలు ఆలస్యమవుతున్నాయి.

### నిధులు ఉన్నా ముందుకు రాని గుత్తేదారులు...

ప్రభుత్వం సబ్ స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ, గుత్తేదారులు పనులను ఆలస్యం చేస్తున్నారు. ఉదాహరణకు, గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో స్థల సేకరణ పూర్తయినప్పటికీ, సబ్ స్టేషన్ నిర్మాణం పనులు ప్రారంభించలేదు. ఇలాంటి పరిస్థితులు ఇతర మండలాల్లో కూడా కనిపిస్తున్నాయి.

### స్థల సేకరణ సమస్యలు..

కొన్ని ప్రాంతాల్లో స్థల సేకరణ పూర్తయినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభించలేదు. ఇది స్థానిక ప్రజల ఆందోళనలకు కారణమవుతోంది. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### విద్యుత్ సరఫరా డిమాండ్ పెరుగుదల..

యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిశ్రమల స్థాపన, వాణిజ్య కార్యకలాపాల పెరుగుదలతో విద్యుత్ డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ఈ డిమాండ్‌ను తీర్చేందుకు సబ్ స్టేషన్ల నిర్మాణం అత్యవసరం.

### వేగవంతంగా చర్యలు చేపట్టాలి..

ప్రభుత్వం సబ్ స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవాలని, గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటే, విద్యుత్ సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుంది.


### విద్యుత్ సరఫరా లోనే సమస్యలు....

యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం సబ్ స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ, గుత్తేదారుల నిరక్ష్యం, స్థల సేకరణ సమస్యలు, అధికారుల పర్యవేక్షణ లోపాల కారణంగా ఈ ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయి. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటే, విద్యుత్ సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుంది

## ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ

(మొదటి పేజీ తరువాయి..)

నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం585.80 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450



టీఎంసీలు కాగా ప్రస్తుతం 299.7430,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,529,క్యూసెక్కులు,ఎడమ కాల్వ నీటి విడుదలను నిలిపివేశారు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,967,క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 12,00,క్యూసెక్కులు,నీరు దిగువకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 5,88,580,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.

# షెడ్డు ధాతకు ఘన సన్మానం...

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



శాపల్లి గ్రామంలోని శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు చండీ మహాయాగం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమ్మవారి పూజ మండపానికి శాశ్వత షెడ్డు నిర్మాణ దాత బీజేపైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పజ్జూరు వెంకటరెడ్డి, పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా పజూరి వెంకటరెడ్డికి కమిటీ సభ్యులు శాలువా లతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందికట్ల అంజనేయులు.ఉత్సవ కమిటీ అధ్యక్షులు నెల్లిబండ ఆంజనేయులు, భవానీ మాలదారులు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రాధారపు బిక్షపతి దంపతులకు ఘన సన్మానం..

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



నార్కట్పల్లిలోని రెండో వార్డులో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి గుడి దగ్గర ఉన్న "శ్రీ కనకదుర్గ మాత"ను చెరువుగట్టు దేవాలయం మాజీ ధర్మకర్తలు రాధారపు బిక్షపతి విజయలక్ష్మి దంపతులు దర్శనం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సాదరంగ ఆహ్వానించి, ఘనంగా సన్మానం చేసినారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంపల్లి హుస్సేన్

డిండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,



బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపల్లి హుస్సేన్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈసందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పి ఆహ్వానించారు.

# మార్గరేటమ్మ మృతికి మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి సంతాపం



**కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,** మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి మెన్నకంటి మర్గరేటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి పార్థివ దేహానికి కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాద యాదగిరి వెంట ఇస్మాయిల్ పల్లి మాజీ సర్పంచి పులిగిల్ల అంజయ్య, గోశిక అంజన్ కుమార్, మాద సైదులు, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,



తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కట్టంగూరు మండల నాలుగవ మహాసభ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం 16 మంది సభ్యులతో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ మండల అధ్యక్షు లుగా మాద శ్రీను, ప్రధాన కార్యదర్శి దండెంపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా చౌగాని లింగయ్య లను ఎన్నుకున్నారు. అదే విధంగా మండల ఉపాధ్యక్షులుగా ఆకుల శంకరయ్య, సురిగి సత్తయ్య, పనస యాదయ్య, మండల సహాయ కార్యదర్శిలుగా గుండాల నాగేష్, వేముల సైదులు, గుండు శ్రీను కోశాధికారిగా సిలం అంజయ్య, మండల కమిటీ సభ్యులు పురకారం మాదయ్య, అనంతుల నర్సింహ, దండంపెల్లి నరసింహ, తండు నర్సింహలను సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఫొటో 06 కేటీఆర్ జెపిజి

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలోని యం.యస్. గార్డెన్స్ నందు జరిగిన ఎలుక సైదులుయాదవ్ కుమార్తె కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు మంగదుడ్ల వెంకన్న, బెల్లి సుధాకర్, నల్లమాద సైదులు, వడ్డే ఏపీ సైదిరెడ్డి, అంతటి శ్రీను, పోగుల సాయికుమార్, అంతటి రమేష్ గౌడ్, తప్పి నాగరాజు, పులకరం కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత చండీయాగం అభిషేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్

ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 28

నకిరేకల్ పట్టణంలో నిర్వహించినటువంటి వెంకటేశ్వర కాలనీ శివపుత్ర యువసేన ఆహ్వానం మేరకు దేవి శరణ నవరాత్రులు సందర్భంగా దుర్గా మాత చండీయాగం మరియు దుర్గామాత అభిషేక పూజ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాత దర్శించుకుని నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో గుణగంటి వెంకన్న గౌడ, అబ్బగోని రమేష్, గుణగంటి వెంకన్న గౌడ్, బాలు గౌడ్, మల్లికార్జున్, వెంకన్న, రాకేష్, ప్రశాంత్, రాజేష్, ఆకుల రుక్మయ్య, కోట జనార్దన్,నాగరాజు, మురళి, గోపి, శ్రవణ్, అశోక్, కొట్ట మల్లయ్య, శేఖర్, ముత్తయ్య, బాలు, రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

బొజ్జ చిన్న వెంకులు జిల్లా కమిటీ సభ్యులు



**ప్రభాత వార్త కేతేపల్లి సెప్టెంబర్ 28** కేతేపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్లో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా దేశంలో నిరుద్యోగా సమస్యను ఎన్నడూ లేనంతగా పెంచి పోషించింది అడవులు గనులు ఓడరేవులు లాంటి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడతాం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరపడంలో విఫలం అయింది అందుకే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కోట. లింగయ్య ,అల్లి .ప్రభాకర్ చౌగోని నాగయ్య, వంగూరి .వెంకన్న తదితరులు వారు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీషిరిడి సాయిబాబా జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

శ్రీషిరిడీ సాయిబాబా జన్మదిన వేడుకలను చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకుని సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు హారతి, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సాయిబాబాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయిబాబా జన్మదినోత్సవం సందర్భంగా ఆలయంలో కేకును కోసి భక్తులకు పంచిపెట్టారు. అనంతరం పలువురు దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయిబాబా చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఏర్పాటు చేసి ఊరేగింపు చేశారు. సాయిసేవకులు, భక్తులు భక్తి గీతాలను ఆలపిస్తూ కోలాట నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాయిగురు సాయి పురోహిత్, సాయిసేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నకిరేకల్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు

కేంద్ర మంత్రి దోనూరు రాము......



**ప్రభాత వార్త నకిరేకల్ సెప్టెంబర్ 28** స్థానిక నగర కేంద్రంలోని గీతా మందిర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్ కే క్షేత్ర సంఘటన మంత్రి శ్రీ దోనూరి రాము పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రసంగిస్తూ ఆత్మీయ స్వయంసేవక్ బంధువులారా పరమ పూజనీయ డా. కేశవరావ్ బలిరాం హెడ్గేవర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని 1925 లో విజయదశమి పర్వదినాన స్థాపించారు. సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘం,రేపు రాబోయే విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న శుభ తరుణంలో ఈ యొక్క ఉత్సవాన్ని మన కుటుంబ సమేతంగా నిర్వహించుకోవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూకల మల్లేశం నకిరేకల్ కండ ప్రచారి పిల్లి కృష్ణ నకిరేకల్ కండ సహ కర్యవహక్ నూరపల్లి అమరేందర్ జోర్రిగల వెంకటేశ్వర్లు,దాసరి శంకర్, నగర స్వయం సేవకులు తదితర ప్రముఖులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నడిగూడెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారము పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము నిర్వహించారు.1999 -2000 సంవత్సరంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వతరగతి పూర్తి చేసిన విద్యార్థులు, 2001 -2002 విద్యాసంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులు అదేవిధంగా 2010-2011 విద్యా సంవత్సరంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వతరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఎంతోకాలం తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఒకరినొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చదువు బోధించిన ఉపాధ్యాయులు యాదగిరిరావు,రంగాచారి,ఒరుగంటి రవి,యాదగిరి, పర్వతాలు, రవి,సుధాకర్,మహేష్,రియాజ్,మూర్తి,ఉమాదేవి,రమణమ్మ, చాంప్ల, నెహ్రూ,



రాంబాబు, కోటయ్య తదితరులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల బోధన ద్వారానే విజ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత స్థాయికి ఎదిగామని జీవితంలో స్థిరపడ్డామన్నారు.చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జీవితంలో మరింత రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తమ పిల్లలు ఉన్నతంగా ఉండాలని గురువులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళ్యాణి, వీరయ్య, రాజేష్, విద్యాసాగర్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## దేవీ నవరాత్రుల్లో భాగంగా భక్తులకు మహా అన్నదానం

**అనంతగిరి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



దేవీ నవరాత్రుల పురస్కరించుకొని మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారిని మహాచండి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం యువశక్తి యుత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్నీ పలువురు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదియట యువశక్తి ఉత్సవకమిటీ దేవీనవరాత్రుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.అన్నదాన కార్యక్రమాల్లో వేల సంఖ్యలో పాల్గొని కనకదుర్గమ్మ తల్లి ఆశీర్వాదాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు,బుర్ర పుల్లారెడ్డి, తెల్లబల్లి సొసైటీచైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు,గద్దె రామారావు,కంటు నాగార్జున, బుర్ర వెంకన్న,పెద్ద గొల్ల వెంకన్న,పెద్ద గొల్ల సైదులు, బుర్ర నరేష్, బుర్ర పుల్లయ్య, బుర్ర నాగమల్లేశ్వరరావు, చిప్పల సుధాకర్, పగిడి రామారావు, ఆకారపు నరేందర్,యువశక్తి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో బోనం ఎత్తిన మహిళలు

**మునగాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు బోనమెత్తి పురవీధులను తిప్పుతూ పూజలుఅందుకున్నారు.గత ఏడు రోజులుగా నియమ ,నిష్ట నిబంధనలతో కనకదుర్గమ్మ వారికి ప్రతిరోజు వివిధ రూపాలంకరణతో పూజలు ఆచరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.అందులో భాగంగా ఆదివారం అమ్మవారికి బోనాల సమర్పించినట్లు తెలిపారు. ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహాచండీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు అవుతున్నారు అన్నారు.గ్రామ ప్రవీదుల గుండా కోలాటం వాయిద్యాల మధ్య నిర్వహించిన బోనాల కార్యక్రమం పలువురు చూపర్లను కనువిందు చేసింది.ఈ కార్యక్రమంలో శివాజీయూత్ కమిటీ సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన నాయకులు

**నడిగూడెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ మృతి చెందడంతో బహుజన సామాజిక న్యాయ ఐక్యవేదిక నాయకులు సంతాపం తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి తీరనిలోటని బహుజన సామాజిక న్యాయ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయరామరావు అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాపోలు రామచంద్రారెడ్డి

**రాజాపేట,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాజపేటకు చెందిన రాపోలు రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు సమక్షంలో రాపోలు రామచంద్రరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు రాజపేట మండలశాఖ అధ్యక్షులు బల్ల దామోదర్ తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన జిల్లా మండల రాష్ట్ర శాఖలకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మండలశాఖ ఉపాధ్యక్షులు మిట్ట అంజయ్య,ప్రధానకార్యదర్శి, జల్ది రాములు, కోశాధికారి భోగ జ్ఞానేందర్,గౌరవసలహాదారు ఎడ్ల బంగారు రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు అంకతి సుదర్శన్, ఎక్కలదేవి లక్ష్మయ్య, సందెల దామోదర్,చిన్నం చంద్రశేఖర్,బొమ్మగాని వీరస్వామి లు రాపోలు రామ చంద్రారెడ్డిని ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.

## అధిక వర్షాలతో పత్తి పంటకు నష్టం

**నడిగూడెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మండలంలో సాగుచేసిన పత్తి పంటకు అధిక వర్షాలు నష్టాన్ని కలిగిస్తున్నాయి.వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేయగా అధిక వర్షాలతో భూములు ఆరకుండా జాలుపట్టిపోతున్నాయి.పత్తిపంట నల్ల బారుతుంది.పగిలిన పత్తికాయల నుండి పత్తి నేల రాలిపోయి మట్టిలో కలిసిపోతుండగా మిగిలిన పత్తి కాయలు నల్ల భారీ పోతున్నాయి.మండలంలోని బృందావనపురం,వేణుగోపాలపురం,కరివిరాల,కేశవాపురం తదితర గ్రామాలలో పత్తి సాగు చేశారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు.ఈ సంవత్సరం కూడా నష్టం వాటిక ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎకరానికి 25వేల నుంచి 30వేల వరకు పెట్టుబడి పెట్టారు.ప్రస్తుత పరిస్థితులు గమనిస్తే పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు. వాతావరణంలో మార్పుతో అధికవర్షాల కారణంగా పత్తిచేలకు తెగుళ్లు కూడా సోకడంతో రైతులు నివారణ చర్యలు చేపట్టారు.తెగుళ్ల అదుపులోకి రాకపోవడంతో ప్రయోజనం లేకుండా పోతుంది. పైగా పెట్టుబడి పెరుగుతుందని రైతులు అంటున్నారు.

## శ్రీ మహా చండీ దేవి అమ్మవారి అలంకరణ

**తుర్కపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అమ్మవారు 7వ రోజు శ్రీ మహా చండీ దేవి అమ్మవారి అలంకారంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి లడ్డు,పులిహోర ను నైవేద్యంగా సమర్పించారు.పూజా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాళ్లబండి లంకేశ్వర చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.పూజా కార్యక్రమంలో అన్నప్రసాద దాతలు మాజీ సర్పంచ్ సొక్కుల లతా మోహన్‌రెడ్డి,పూజ లో జూపల్లి సంధ్యా గౌరీనాథ్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని,అలువాల సతీష్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని, సాయి భవాని ,శశి కుమార్ భవాని, శ్రవణ్ కుమార్ భవాని, మహాలక్ష్మి మాత వైష్ణవి మాత, ధరణి మాత, భావన మాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురువులకు ఘన సన్మానం

**నడిగూడెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళన ఆదివారం నిర్వహించారు. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.గురువుల చక్కటి విద్యా బోధనతో జీవితంలో రాణించి స్థిరపడ్డామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అన్నారు.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది అన్నారు. వివిధ రంగాలలో ప్రతి ఒక్కరు రాణించాలంటే వెనకాల ఉపాధ్యాయుల కృషి ఉంటుందన్నారు.చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు యాదగిరిరావు,రంగాచారి,ఒరుగంటి రవి, యాదగిరి,పర్వతాలు,రవి,సుధాకర్, మహేష్, రియాజ్ , పూర్వ విద్యార్థులు కళ్యాణి, వీరయ్య, బ్రహ్మం, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

**మునగాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



తెలంగాణరాష్ట్రంలో మహిళలు సమిష్టిగా నిర్వహించే పండుగ బతుకమ్మ పండుగ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి అన్నారు.ఆదివారం మహిళా సంఘం ఐద్వా మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ సుందరయ్య భవనంలో బచ్చలకూర మంగమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ బతుకమ్మ పండుగ మన సాంస్కృతి, మన కష్టానికి, మన ఐక్యతకు,ఆత్మగౌరవానికి ప్రతికగా పువ్వులతో మన జీవన సంస్కృతిని తెలియపరిచే విధంగా బతుకమ్మ పండుగ లో మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆడుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు ఒకప్పుడు బతుకమ్మ పండుగ దొరలు భూస్వాముల గడిలలో ఆడే పండుగను తెలంగాణసాయుధ రైతాంగ పోరాట సమయంలో ఆంధ్ర మహాసభ పిలుపుతో మల్లు స్వరాజ్యం లాంటి అనేకమంది మహిళలు అన్ని వర్గాల ప్రజలలో తీసుకపోవాలని ఈ పండుగను గ్రామాలలో వాడవాడలా ఆడించారన్నారు .తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు షేక్. ఖాజాబీ,మైసమ్మ, జ్యోతి, ఈదమ్మ, ఎల్లమ్మ, ఝాన్సీ, కోటమ్మ, తిరపమ్మ, శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల వేడుకల్లో అన్నదానం

**నడిగూడెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మండలంలో శరన్నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. దుర్గాదేవి శ్రీ మహా చండీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. నడిగూడెం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలో నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించగా భక్తుల అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారికి ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# త్రిపురారం మండల ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు.

**త్రిపురారం. ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రెండవ సాధారణ( స్థానిక సంస్థలు) ఎన్నికలు 2025 కు మండలంలోని 12 ఎంపీటీసీలకు, 32 సర్పంచ్ పదవులకు శనివారం అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సవరించిన రిజర్వేషన్ల ప్రాతిపదికన అధికారుల బృందం ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి రొటేషన్ పద్ధతిలో ఎస్సీ ఎస్టీ కేటగిరీలకు 2011 జనాభా ప్రాతిపదికన, కులగల 2024 ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసినట్టు అధికారులు తెలిపారు. మండలంలోని ఎంపీటీసీల రిజర్వేషన్ వివరాలను పరిశీలిస్తే త్రిపురారం 1 బీసీ జనరల్, త్రిపురారం 2 ఎస్టి జనరల్, అప్పలమ్మ గూడెం బీసీ జనరల్, దుగ్గేపల్లి బీసీ మహిళ, పెద్దదేవులపల్లి బీసీ మహిళ, రాగడప బిసి జనరల్, బెజ్జికల్ ఎస్సీ మహిళ, కొణతాలపల్లి ఎస్సీ జనరల్, అంజనపల్లి ఎస్టి మహిళ, బొర్రాయిపాలెం ఎస్టి జనరల్, బాబుసాయిపేట జనరల్ మహిళ, మాటూరు జనరల్ కేటగిరీలకు కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా 32 సర్పంచ్ పదవుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. బొర్రాయిపాలెం బీసీ జనరల్, బృందావనపురం బీసీ జనరల్, కంప సాగర్ బీసీ మహిళ, కాపు వారి గూడెం బీసీ జనరల్, కొణ తాలపల్లి బీసీ మహిళ, కుంకుడు చెట్టు తండా బీసీ జనరల్, లచ్య తండా బీసీ మహిళ, నీలాయి గూడెం బీసీ జనరల్, పలుగు తండ బీసీ జనరల్, రాగడప బీసీ జనరల్, రూప్లా తండా బీసీ జనరల్, సత్యం పాడు తండ బీసీ మహిళ, జి అన్నారం ఎస్సీ మహిళ, బెజ్జి కల్ ఎస్సీ జనరల్, దుగ్గేపల్లి ఎస్సీ జనరల్, కామారెడ్డి గూడెం ఎస్సీ మహిళ త్రిపురారం ఎస్సీ జనరల్, అల్వాలపాడు ఎస్టి మహిళ, అంజనపల్లి ఎస్టీ జనరల్, అప్పలమ్మ గూడెం ఎస్టీ మహిళ, బడాయి గడ్డ ఎస్టీ జనరల్, డొంక తండా ఎస్టీ జనరల్, లోక్య తండా ఎస్టీ మహిళ, మాటూర్ ఎస్టీ జనరల్, రాజేంద్రనగర్ ఎస్టీ జనరల్, వస్రం తండా ఎస్టి మహిళ, బాబుసాయిపేట జనరల్ మహిళ, చెన్నాయిపాలెం జనరల్, కంపాలపల్లి జనరల్ మహిళ, మర్రిగూడెం జనరల్, పెద్దదేవులపల్లి జనరల్ కేటగిరీలకు కేటాయించినట్లు అధికారులు తెలిపారు.




## దుర్గామాతకు సారే సమర్పణ



**త్రిపురారం. ప్రభాతవార్త:**
దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించే దేవి శరన్నవరాత్రుత్యోహంలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ తరపున విద్యానగర్ కాలనీలోని శ్రీ భవాని అమ్మవారికి చీర పసుపు కుంకుమలతో సారే సమర్పించారు. భవాని మాత లు, స్వాములు, భక్తులుపోలీస్ స్టేషన్ నుండి మేళ తాళాలు ఊరేగింపులతో భవాని కండువలు మెడలో ధరించి మహా చండీ అవతారంలో ఉన్న అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. హెడ్ కానిస్టేబుల్ లు ఈ పూరి వీరయ్య, బొంగరాల వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# ఘనంగా జాషువా, భగత్ సింగ్ జయంతి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:**
ప్రజల కవి, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130 వ జయంతి, స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ 118 లో జయంతి కార్యక్రమాన్ని అనుముల మండలం నాయుడు పాలెం గ్రామం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా, భగత్ సింగ్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ తన కలం ద్వారా మూడు



నమ్మకాలకు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేసిన ప్రజల కవి నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ అని వారి జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమా మల్లికార్జున రావు, వెంకటేశ్వర్లు, సంకు సత్యనారాయణ, కొత్తంశెట్టి నారాయణ రావు, యడవెల్లి లక్ష్మీ నర్సయ్య, సీతారామయ్య, వడ్యా లక్మా, షేక్ ఉస్మాన్, మస్తాన్, కీముడు, నారాయణ దాసు జనార్ధన్, మెండె రాకేష్ , రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల ఆపన్న హస్తం



**త్రిపురారం. ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన షేక్ గౌస్ పక్షవాతంతో బాధపడుతూ అనారోగ్యానికి గురి కావడంతో అతని బాల్య మిత్రులు బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతుగా 31,500/ రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులు గుండెబోయిన నగేష్ యాదవ్, షేక్ యూసుఫ్ బాబాలు మాట్లాడుతూ చిన్న తనంలోనే తీవ్ర అనారోగ్యానికి గురై పక్షవాతం తో బాధపడుతున్న బాధితుడికి మానవతా దృక్పథంతో తమ వంతుగా ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. స హృదయంతో దాతలు ముందుకు వచ్చి బాధితుడిని ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు. వారి వెంట ఎండి ఖాసిం, ఎండి గౌస్, అజ్మత్, మల్లె శ్రీను తదితరులున్నారు.

## దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం



**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:**
హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డులో కేఎస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద కుకడాల చంద్రమోళి జ్ఞాపకార్థం వారి కుమారుడు కుక్కుడాల సాయి ప్రకాష్ సౌజన్యంతో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రకాష్ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు సాయి ప్రకాష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సాయి ప్రకాష్ అమ్మవారిని శ్రద్ధగా ఆరాధించిన ప్రతి ఒక్కరికీ ఆత్మశాంతి, కుటుంబ సౌఖ్యం కలుగుతాయి అన్నారు. మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అన్నప్రసాదన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కె.ఎస్ యూత్ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభినవ్ రామ్ అద్భుత ప్రతిభ 23 సెకండ్లలో రాష్ట్ర రాజధానుల పేర్లు

**చండూరు,28సెప్టెంబర్,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో 9వవార్డుకు చెందిన భూతరాజు నరేష్ శ్రీలత కుమారుడు అభినవ్‌రామ్ అద్భుత మేధాశక్తితో ఎటువంటి తడబాటులేకుండా భారతదేశంలోని రాష్ట్రాల రాజధానుల పేర్లు 23 సెండ్లలో చెప్పి అందరిని అబ్బురపరిచాడు.10 సంవత్సరాల వయస్సుగల ఈ బాలుడు అభినవ్‌రామ్ స్థానిక ప్రభుత్వ ఉపాద్యాయుడు,సామాజిక కార్యకర్త గురిజ నరేష్ ప్రత్యేక శిక్షణలో ప్రతిభను కనబరిచాడు.అతి తక్కువ సమయంలో రాష్ట్ర రాజధానుల పేర్లు చెప్పడంపట్ల పలువురు అభినందించారు.ఇదేవిదంగా భవిష్యత్తులో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానానికి ఎదగాలని,తన ప్రతిభాపాటవాలతో దేశాభివృద్ధికి తోడ్పాటు అందించేలా అద్భుత విజయాలను సాధించాలని గురిజ నరేష్‌తోపాటు పలువురు ఆకాంక్షించారు.

## మహా చండీ అవతారం లో దర్శనం ఇచ్చిన అమ్మావారు



**ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 28:**
దేవి నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా ఏడవ రోజూ దుర్గ మాతను మహా చండీ అవతారం లో ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు హరిప్రియ దంపతులు అలంకరించారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న దేవి ఉత్సవాలల్లో కాతోజు రవి చారీ జ్యోతి మునగాల కరుణాకర్ కవిత దంపతులచే చండీ మత కి పంచామృతాళాచే అభిషేకించి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో గోపి కృష్ణ గోపి నాథ్ రెడ్డి ప్రశాంత్ నితిన్ బ్రహ్మం సంపత్ చెన్నకేశవ రెడ్డి సందీప్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## అందరివాడు అంబేద్కర్

**గరిడేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం ఆదివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో శంకుస్థాపన చేశారు. జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా ఆయన రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని మండల కేంద్రమైన గరిడేపల్లి లో విగ్రహ ఏర్పాటుకి అందరూ ఐక్యమత్యంగా కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, షెడ్యూల్ కులాల సంక్షేమ అధ్యక్షులు పిట్ట బాబు, మాజీ సర్పంచ్ తిరుపురం సీతారామరెడ్డి, భీమపంగు శ్రీనివాస్, బీసీ సంఘాల రాష్ట్ర కార్యదర్శి ధనంజయ నాయుడు, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చలకూరి ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు, పిట్ట సైదులు, జిలకర రామస్వామి, రాపోలు నవీన్, ఇంజమూరి మల్లయ్య, పల్లె పంగు నాగరాజు, మేకపోతుల చంద్రయ్య, కీసర నాగయ్య, మాచర్ల రవి,



శంబిరెడ్డి, పిట్ట గణేష్, నన్నెపంగా సైదులు, నకరికంటి సువార్త సైదులు, కుర్రి వెంకన్న, పిట్ట నరసయ్య, సాయి కిరణ్, నరసింహా, నాగరాజు, బిక్షం, పెద్ద ముత్తయ్య, సోములు, కాశయ్య, శ్రీను, మైసయ్య, శంకర్, వెంకటయ్య, పాపులు, గురవయ్య, రమేష్, వెంకన్న, మరియమ్మ, దశరథ్, రాములు, రవి, నాగరాజు, నాగార్జున, శేఖర్, విష్ణు, మైసయ్య, పవన్ తో పాటు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నాగేశ్వర్‌రావు అసత్య ప్రచారం

**చేనేత సంక్షేమ పథకాలపై ప్రభుత్వం విఫలం**
**రుణమాఫీ కాగితాలకే పరిమితం**
**నేతన్న భరోసా పథకంలో నిధులు జమకాలేదు**
**యార్న్ సబ్సిడి,మగ్గం పథకాలు రద్దు**
**త్రిఫ్ట్ ఫండ్ చెల్లింపులు నిలిచిపోయాయి**
**వెయ్యి కోట్ల నిధులు ఎక్కడ...**
**మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం**

*గట్టుప్పల్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:*
చేనేత సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని మాజీ జడ్పీటిసి సభ్యుడు,మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం అన్నారు.ఆదివారం గట్టుప్పల్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుపై తీవ్ర విమర్శలు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవంలో మంత్రి నాగేశ్వర్‌రావు ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి వెయ్యికోట్లు కేటాయించిందని, రుణమాఫీ అమలు చేశామన్నడం పూర్తి అసత్యమన్నారు.సిఎం ప్రకటించి ఏడాది గడిచినా నేటివరకు రుణమాఫీపై ఎలాంటి చర్యలేదని,చేనేత అభయహస్తం పథకం కింద ప్రతి నేత కార్మికుడికి ఇవ్వాల్సిన రూ.18వేలు,అనుబంధ కార్మికుడికి రూ.6వేలు ఇప్పటివరకు వారిఖాతాలో జమకాలేదన్నారు.కేవలం అవగాహన సదస్సుల పేరిట కాలయాన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన యార్న్ సబ్సిడీ 40శాతం పథకం,తెలంగాణ మగ్గం పథకం రద్దు చేశారని,జియోటాగ్ కార్మికుడికి ఇవ్వాల్సిన స్టాండ్ మగ్గాలు అందడంలేదని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.అంతేకాకుండా



త్రిఫ్ట్ పథకంకింద కార్మికుల ఖాతాల్లో నెలనెల జమకావాల్సిన నిధులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.ప్రభుత్వం కాగితాలమీదనే పథకాలు చూపిస్తోందని,మంత్రి ప్రకటించిన వెయ్యి కోట్లు ఎక్కడ అని ప్రశ్నించారు.నిజంగానే కేటాయించి ఉంటే అవి ఏ పద్దులకింద,ఎప్పుడు విడుదల అయ్యాయో బహిరంగంగా చెప్పాలని కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు.




## గట్టుప్పల్‌లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...

### ..స్తంభాలకు విద్యుత్ వైర్లు లేకుండానే విద్యుత్ దీపాలు

*గట్టుప్పల్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలపై విద్యుత్ దీపాలు అమర్చినా వాటికి అవసరమైన కేబుల్ వైర్ల కనెక్షన్ లేకపోవడంతో స్థానిక ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది.కాంట్రాక్టర్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ సరఫరాలేని కారణంగా ఆ లైట్లు వెలగకపోవడంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేకుండా పోయింది.గ్రామంలో రాత్రి వేళ్లలో చీకటి సమస్యతో వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల డిమాండ్ మేరకు స్తంభాలు ఏర్పాటు చేసి,లైట్లు అమర్చినా,కనెక్షన్లు ఇవ్వకపోవడం కాంట్రాక్టర్ పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తుందని ప్రజలు అంటున్నారు.సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వీధిదీపాలకు కేబుల్‌కనెక్షన్‌లు పూర్తి చేసి లైట్లు వెలిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# పుల్లెంల గ్రామంలో దుర్గాదేవి హోమం

*చండూరు రూరల్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:*
దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోగల పుల్లెంల గ్రామంలోని రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంవద్ద అమ్మవారు ఆదివారం మహాచండిదేవి అవతారం దర్శనమివ్వగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమంలో పిన్నింటి వెంకట్‌రెడ్డి మంజుల,కొడతం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రణతి,పిన్నింటి భిక్షంరెడ్డి పద్మమ్మ దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా దుర్గామాతకు చేసే దుర్గా హోమం అనేది దుర్గాదేవిని పూజించి,దైవిక బలం ,రక్షణ,ధైర్యం పొందడంకోసం చేసే ఒక పవిత్రమైన వేదిక





ఆచారం.ఈ హోమం ప్రతికూల శక్తులు,ఆటంకాలు,చెడు దృష్టివంటివాటినుండి రక్షణ కల్పిస్తుందని నమ్ముతారు.ఇది జీవితంలో సామరస్యాన్ని సంతృప్తిని, సవాళ్లను అధిగమించే శక్తిని ఇస్తుంది.దుర్గామాతయొక్క శక్తిని ఆరాధించడంవల్ల శారీరక, మానసిక బలాన్ని,ధైర్యాన్ని పెంపొందిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మనోహర్‌రెడ్డి,పిన్నింటి నరేందర్‌రెడ్డి,గోపిడి నర్సి రెడ్డి,ముక్కాముల రాజు,గుండెబోయిన దిలీప్,జాజుల రవి,బొబ్బల జనార్ధన్‌రెడ్డి,చెరుకు లింగయ్య,బద్దం అంజిరెడ్డి,మందడి రాంరెడ్డి,కిరణ్,విష్ణు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్సీకి ఘన సన్మానం



*చింతపల్లి,28సెప్టెంబర్,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గడియగౌరారం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన పల్లపు ఝాన్సీ తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమీషన్ నిర్వహించిన నాలుగు గ్రూప్ పోటీ పరీక్షలలో విజయం సాధించి నాలుగు ఉద్యోగాలు సంపాదించిన ఝాన్సీని కంచుకట్ల గణేష్,షబ్బీర్ అలీ,కేతవత్ సోమ్లాలు అభినందనలు తెలియజేసి ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఝాన్సీ తండ్రి పల్లపు ఈశ్వరయ్య వ్యవసాయం చేస్తుండగా,తల్లి వెంకటమ్మ అంగన్వాడీ ఉపాధ్యాయురాలుగా పని చేస్తుంది.వీరికి ఒక కుమారుడు,కూతురు ఉన్నారు.ఇరువురు సంతానం తమ చదువులలో అంచెలంచెలుగా ఎదుగుతూ గోల్డ్ మెడల్‌కూడా సాధించారు. అయితే పల్లపు ఝాన్సీ పబ్లిక్‌సర్వీస్ కమీషన్ నిర్వహించిన నాలుగు గ్రూప్‌లలో విజయం సాధించి నేడు ఎంపిడివోగా పనిచేయుటకు ఉత్తర్వులు తీసుకోనుంది.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి,ఇంటర్మీడియట్ పూర్తి చేసి,హైద్రాబాద్‌లోని మహిళా కళాశాలలో ఎంఎస్సీ భౌతికశాస్త్రంలో గోల్డ్‌మె డల్ సాధించింది. పట్టుదలతో చదివి ఎంపిడివో ఉద్యోగ సంపాదించి,గ్రూప్ 2,గ్రూప్ 3లో ఉత్తీర్ణత సాధించి రిజిస్టర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సంపాదించిన ఝాన్సీ నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పవచ్చు.

# భగత్‌సింగ్ జయంతి వేడుకలు

*గట్టుప్పల్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:*
డివైఎఫ్ఐ గట్టుప్పల్ మండల కమిటి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు షాహిద్ భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ భగతసింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడేకాదని,యువతకు దిశానిర్ధేశకుడైన విప్లవ వీరుడన్నారు. ఆయన ఆలోచనలు,త్యాగం ప్రతితరం యువతకు స్ఫూర్తి కావాలన్నారు.మండల కార్యదర్శి పసుపులేటి ఏడుకొండలు మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం యువత ముందుకు రావాలని,ఆయన కలలుగన్న సమాజ నిర్మాణంవైపు మనం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మలిగ శివ,ఉపాధ్యక్షుడు



పసుపుల నవీన్,సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్,చేనేత సంఘం నాయకుడు కర్నాటి వెంకటేశం, ప్రజాసంఘాల నాయకులు బుచ్చిరెడ్డి,నరసింహ,చంద్రయ్య,చెన్నయ్య,అశోక్, లక్ష్మిపతి, తదితరులు పాల్గొన్నారు.

## మహా చండి అలంకరణలో కన కదుర్గ అమ్మవారు

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాత వార్త:*
హుజూర్ నగర్ పట్టణంలోని స్వయం వ్యక్త శ్రీ కనక దుర్గమ్మ దేవాలయం లో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. ఆదివారం దేవాలయం లో అమ్మవారు మహా చండి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. సాయంత్రం పెండ్యాల శివన్నా రాయణ మంజుల దంప తులచే రకరకాల రంగు రంగుల పువ్వు లతో పూల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహా చండీ అవతారం అత్యంత శక్తి వంతమైనదని ఈ రూపంలో కనకదుర్గ అమ్మవారు అతి దారుణమైన దుర్మార్గుల ను సంహరించి ధర్మ పరిరక్షణకు కృషి చేయడం జరిగిందని అలాగే మహా చండీ అనేది అన్ని దేవత ల శక్తుల సమ్మేళనానికి రూపమ ని ఆలయ ప్రధానార్చకులు నర గిరి నాధుని నరసింహ చార్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎన్ రాజు, త్రిపుర మల్ల అంజయ్య, నూనె యాదగిరి తండు సైదారత్నం ముటుకుల విజయకు మార్ ఎర్ర మాద సత్య నారాయణ,భక్తులు, కనక దుర్గ సేవా సమాజం,అన్నమయ భజ న మండలి సభ్యులు పాల్గొన్నా రు

# టిడిపి జెండా ఆవిష్కరణ

*గట్టుప్పల్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:*
గట్టుప్పల్ మండల కేంద్రంలోని వెల్మకన్నె గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని సైదులు పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం త్రిబుల్‌ఆర్ భూముల విషయంలో రైతులను ఇబ్బందులు పెడుతోందని అన్నారు.భూమి కోల్పోయిన రైతులకు భూమికి భూమి కేటాయించాలని డిమాండ్‌చేశారు. అలైన్మెంట్ మార్పులు చేసిన రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి సాధ్యమని,హైద్రాబాద్,తెలంగాణ అభివృద్ధి చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడే జరిగాయని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యవాదిగా పేరుపొందిన ఆయన తెలంగాణకు, దేశానికి అవసరమని అన్నారు. నల్లగొండ పోరాటాల గడ్డ,ఎన్టీఆర్ పోటీచేసిన ప్రదేశం కావడంతో టిడిపికి ఇక్కడ ప్రత్యేక స్థానం,గౌరవం ఉందన్నారు. చంద్రబాబు నిర్ణయంమేరకు టిడిపి రాబోయే స్థానిక ఎన్నికల్లో



పోటీ చేస్తుందని,పార్టీ బలోపేతమమే ప్రధాన లక్ష్యమని నర్సింహులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుందారపు కృష్ణమాచారి, బడుగు లక్ష్మయ్య, గోసుకొండ వెంకటేశం,కొలను వేణుగోపాల్‌రెడ్డి,ఎండి షరీఫ్,మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య, ఎండి పాషా, కంపె శ్రీశైలం, పెట్టుగాళ్ల అంజయ్య,పార్వతమ్మ, మురళీధర్, జయేందర్, చింతకాయల రాజు,సూరపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కొరకు అక్షర యుద్ధం చేసిన మహాకవి గుర్రం జాషువా





### పేదరికం, కులం పై గబ్బిలం రచన అజరామరం ప్రముఖ కవి రచయిత సాగర్ల సత్తయ్య వెల్లడి

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** వేల సంవత్సరాలుగా వేళ్లునుకొని ఉన్న పేదరికం, కులమత అసమానతలపై అక్షర యుద్ధం చేసి సామాజిక న్యాయాన్ని సమతా భావాన్ని నిర్మించిన మహాకవి గుర్రం జాషువా చిరస్మరణీయుడని ప్రముఖ కవి రచయిత సాగర్ల సత్తయ్య అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ ట్రస్ట్ భవన్ లో ఆదివారం గుర్రం జాషువా130వ జయంతి సందర్భంగా సాహిత్యం సామాజిక న్యాయం అనే అంశంపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ సామాజిక సాహిత్య రంగంలో జాషువా కవిత్వం ఓ చైతన్య స్ఫూర్తి అన్నారు . కులమత బేధాలు పేదరికం తన గురువుగా భావిస్తున్నానని చెప్పిన జాషువా వాటి మూలాలపై కలం యుద్ధం చేశాడన్నారు. కర్మ సిద్ధాంతము పేర కోట్లాదిమంది కష్ట జీవులను అణిచివేత దోపిడికి గురిచేసిన మనువాద విష సంస్కృతి పై మహోద్యమం నిర్మించా డని చెప్పారు. పాములకు ఫాలోసి చీమలకు పంచదార చల్లి మనుషులున్న ఈ జగాన పేదవాడికి గంజి నీళ్లు కూడా ఇవ్వరని తన కవిత్వం ద్వారా నిరసించాడన్నారు. దేవుని గుడిలోకి ప్రవేశం లేని దళితుల గోడు వినిపించమని గబ్బిలం ద్వారా పంపిన సందేశం ఒక తిరుగుబాటు అన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. నేటికి చాలా గ్రామాలలో దళితులకు దేవాలయ ప్రవేశం లేదని చెప్పారు. చాతుర్వర్ల వ్యవస్థ పై ఆయన తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. నాడు నైజాం నిరంకుశ పాలన కొనసాగుతున్న సందర్భంలోనే దాశరథితో పాటు జాషువా అసమానతలపై తెలంగాణలో యుద్ధం చేస్తున్న వాళ్ళందరూ నా ఆప్త మిత్రులంటూ కమ్యూనిస్టులను కొనియాడారని చెప్పారు. జాషువా సాహిత్యానికి విరోధిగా ఉన్నవాళ్లు సామాజిక సమానతలకు మూల కారణమైన సిద్ధాంతానికి ప్రతినిధులుగా ఉన్నవాళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్నారని చెప్పారు. సామాజిక న్యాయం అంటే అట్టడుగు వర్గాలకు ప్రకృతి వనరులు దక్కడం ద్వారా పీడిత వర్గ ఐక్యత సాధ్యమని చెప్పారు. పీడిత వర్గాన్ని దోచుకునే దోపిడీ అసమానతలపై పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యశోధకు సమాజ్ వ్యవస్థాపకులు గాదె లింగస్వామి, కవి బండారు శంకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మల్లం మహేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, సిఐటియు జిల్లా నాయకులు దండంపల్లి సత్తయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమోళి, కెవిపి ఎస్ జిల్లా ఆఫీసు బేరర్స్ ధైద శ్రీను, గాదె నరసింహ, బొల్లు రవీందర్, పెరిక విజయ్ కుమార్, వంటెపాక కృష్ణ, నాయకులు దండు రవి, దంతాల నాగార్జున, మల్లయ్య, బొంగరాల వెంకన్న, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నరేష్, సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ పాల్గొన్నారు

## భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం

### భగత్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలి



**నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 28 :** భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి యువజన సమస్యలపై పోరాటం సాగిస్తామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐనల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పూలమాల వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడలాడించి దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా పెట్టి స్వాతంత్రం కోసం పోరాటం చేసిన సమరయోధుడు కామ్రేడ్ భగత్ సింగ్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల కోసం కొట్లాడేందుకు యువత, విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని సందర్భంగా పిలుపునిచ్చారు. విద్య ఉపాధి ఉద్యోగాల కోసం యువత, విద్యార్థులంతా పోరాటాలకు రావాలని, యువతను పెడదారి పట్టించేందుకు సినిమాలు, సీరియల్స్, బెట్టింగ్ యాప్స్, సోషల్ మీడియా లాంటివి, వీటితో పాటుగా మద్యం, మాదక ద్రవ్యాలు గుట్కా లాంటివి జీవితం చెడగొడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటాల్లో వచ్చి విద్యా ఉపాధి ఉద్యోగల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నలపరాజు సైదులు, గుండాల నరేష్, మారుపాక కిరణ్, సోను, రాజేష్, కిరణ్, భరత్ తరుణ్, చందు, అక్రమ్ సలీం, సైఫ్, అలీఖాన్, మహేష్, శివ, కార్తీక్, రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయడమే వామపక్ష పార్టీల లక్ష్యం

**చిట్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ప్రజా కార్మిక, కర్షక, రాజ్యాంగ పరిరక్షణ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయడమే లౌకిక ప్రజాతంత్ర వామపక్ష శక్తులని లక్ష్యం అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. జాతీయ కార్యదర్శిగా ఎన్నికై తరువాత మండలనికి తొలిసారి వచ్చిన సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మునుకుంట్ల నాగయ్య నివాసంలో శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ మహాసభలో దేశ రాజకీయాలు కేంద్రంలో మతోన్మాద ప్రభుత్వం అవలంబిస్తున్న పాలనపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రమాదకరమైన నిర్ణయాలను అడ్డుకునేందుకు గత పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి ఏర్పాటు చేసి కూటమి అధికారంలోకి రాకపోయినప్పటికీ బీజేపీకి సీట్ల సంఖ్య తగ్గించడంలో విజయం సాధించడం జరిగిందని గుర్తుకు చేశారు. ప్రభుత్వ వ్యవస్థలను తన ఆధీనంలోకి తీసుకొని ఎన్నికల కమిషన్ ద్వారా బీహార్ రాష్ట్రంలో ఇతర దేశాల నుండి చొరబాటు దారులు వస్తున్నారని సాక్ చూపి బిజెపి హేతర ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిసిల 42 శాతం రిజర్వేషన్లు కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కెమికల్ ఫార్మా కంపెనీల భూములకు నష్టం కలగకుండా చిన్న కారు సన్న కారు రైతులతో పాటు పేద ప్రజల భూములకు నష్టం కలిగే విధంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏం ఎల్ సి నెల్లికంటి సత్యం ఆరోపించారు. మూడుసార్లు అలైన్మెంట్ చేసిన భూములు కోల్పోతున్నా బాధితులకు బహిరంగ మార్కెట్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల బాధితులకు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వెల్మినెడు గ్రామపంచాయతీ పరిధిలో మైనింగ్ అధికారుల నిరక్ష్యంల్ల వల్లనే అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. మట్టి తరలింపుకు ప్రభుత్వ భూములు,గుట్టలను సైతం వదలడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, యాదాద్రి భువనగిరి మాజీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా నాయకులు ఏశాల అశోక్, మండల కార్యదర్శి ఎం డి అక్బర్, నాయకులు బోడిగె సైదులు, జిల్లా సత్యం,ఎస్ కె షరీఫ్ జిల్లా యాదయ్య, మునుకుంట్ల నాగయ్య, బాలరాజు, బోల్గురి లింగయ్య తదితరులు ఉన్నారు.






## అమ్మవారి ఆశీస్సులతో తిప్పర్తి మండల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

తిప్పర్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



యూత్ కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్ గారుశ్రీశ్రీశ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిప్పర్తి మండల కేంద్రం బీసీ కాలనీలోని దుర్గామాత అమ్మవారి దగ్గర ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంని ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్ గారు ..ఈ సందర్భంగా బద్దం సుధీర్ మాట్లాడుతూ :శ్రీ దుర్గామాత ఆశీస్సులతో తిప్పర్తి గ్రామ మరియు మండల ప్రజల అందరి జీవితాలలో సుఖసంతోషాలతో శ్రేయస్సు నిండాలని కోరుకుంటూ ప్రజ లందరికీ దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుండ సత్యనారాయణ, జాకటి మోష, మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిముల ప్రశాంత్, నల్పరాజు శ్రీను, వంగూరి కిరణ్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రామిక మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి

### రాష్ట్ర కన్వీనర్ ఎస్.వి.రమా



**కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** శ్రామిక మహిళలు తమ హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాల ని శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ఎస్.వి.రమా పిలుపునిచ్చారు. ఆదివారం శ్రామిక మహిళ నల్లగొండ జిల్లా సదస్సు కట్టంగూరు మండల కేంద్రంలోని వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో లకపాక భూలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ సమాజంలో సంపద సృష్టిలో శ్రామిక మహిళలు గణనీయమైన పాత్ర నిర్వహిస్తు న్నారని అయినా వీరిని సమాజం ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కూడా మహిళల శ్రమను గుర్తించడంలో వారికి వేతనాలు ఇవ్వడంలో సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పని ప్రదేశాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు వేయాలనున్న అమలు చేయడంలో యాజమాన్యాలు ప్రభుత్వం చేయకపోవడం అన్యాయమని అన్నారు. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, శ్రామిక మహిళా కన్వీనర్ ఎం ప్రమీల, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, సుధీర్, రవీందర్, సత్యనారాయణ లకపాక రాజు, వెంకటమ్మ , జానకి, ఏదుల సునీత, బొందు పార్వతి, పొడిశెట్టి నాగమణి, మంత్రాల మంగమ్మ బోయపల్లి చంద్రమ్మ , మిరియాల శ్రీవాణి, కత్తుల పద్మ, దాడి అరుణ, పార్వతమ్మ, పెరిక కళావతి తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ వచ్చింది..ఆఫర్లు తెచ్చింది

## కిటకిటలాడుతున్న వ్యాపార సముదాయాలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** దసరా పండుగ అందరి మనసులో ఉత్సాహాన్ని నింపుతుంది. పండుగ రోజున కొత్త బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేస్తే శుభం కలుగుతుందని ప్రజల్లో బలమైన నమ్మకం ఉండటంతో ఎక్కువ మంది కొత్త వస్తువుల కొనుగోలుకు ఆసక్తి చూపుటున్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ భారం తగ్గించడంతో ఈసారి దుర్గాదేవి శరన్నవ రాత్రులు, దసరా పండుగ సీజన్ మరింత హోరె త్తింది. ఈసందర్భంగా ద్విచక్ర వాహనాలు, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో వివిధ షోరూంలు, షాపింగ్ మాల్స్ కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. వ్యాపా రులు కూడా రాయితీలు, ఆకర్షణీయమైన బహు మతులు, లక్కీ డ్రా ప్రకటించి ఆకట్టు కుంటు న్నారు. కొత్త తరహా, వివిధ రకాల వస్తువులు పరిచయం చేస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు.

### ద్విచక్రవాహనాల కొనుగోళ్లతో సందడి..



దసరా పండుగకు కొత్త వాహనాలు కొనుగోలు చేయడానికి వాహనదారులు ఆసక్తి చూపు తున్నారు. వివిధ కంపెనీలు ద్విచక్ర వాహనాలపై రాయితీలు అందించడానికి ముందుకొస్తున్నాయి. దీనికి తోడు షోరూం యజమానులు ప్రతి కొనుగోలుపై 5 లీటర్ల పెట్రోల్ లేదా ఆకర్ష ణీయమైన బహుమతులు, లక్కీ డ్రాను ప్రక టించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త మోడల్స్ తో తయారైన వాహనాలు మార్కెట్లో పరిచయం చేస్తున్నారు. వాహనాలపై జీఎస్టీ తగ్గడంతో పలు రకాల వాహనాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో బుకింగ్ ల కోసం వెళ్లిన కొనుగోలు దారులతో షోరూంలు సందడిగా మారడంతో పాటు వ్యాపార కళ సంతరించు కున్నాయి. బుకింగ్ లు పెరిగిపోతుండటంతో షోరూం యజమానులు ఆనందం వ్యక్తం చేశారు.

### ఎలక్ట్రానిక్స్ అండ్ హోమ్ అప్లియెన్సెస్ షోరూం...




దసరా పండుగ షాపింగ్ లో ఎలక్ట్రానిక్స్ స్థానమే ప్రత్యేకం. టెక్నాలజీ కొత్త రుచులను వినియోగదారులకు అందిస్తోంది. ఈసందర్భంగా వివిధ రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువుల కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. కొత్త తరహాలో వస్తున్న ఎల్ ఈడీ టీవీలు, వాషింగ్ మిషన్లు, రిఫ్రిజిరేటర్, గీజర్లు, ఆడియో సిస్టంలతో పాటు వివిధ రకాల స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. పండగ సందర్భంగా విక్రయాలు మరింత పెంచుకోవడానికి వివిధ కంపెనీలు పోటీపడి తగ్గింపులు ప్రకటించడం వినియోగదారులకు లాభసాటిగా మారింది. ఎలక్ట్రానిక్ వస్తువులపై ప్రత్యేకమైన డిస్కౌంట్లు, ఎక్స్ చేంజ్ ఆఫర్లు, జీరో డౌన్ పేమెంట్ పథకాలతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తున్నారు. దీంతో కొనుగోలుదారుల ముఖాల్లో ఆనందాన్ని నింపు తున్నాయి.

### బట్టల దుకాణాలు కిటకిట..

పట్టుచీరలు, డ్రెస్ మెటీరియల్స్, రెడీమేడ్‌లు,



పిల్లల దుస్తులు!!ప్రతి విభాగంలో కొత్త మోడళ్లు బట్టల దుకాణాల్లో వినియోగదారుల ముందుకు వస్తున్నాయి. పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు ప్రత్యేక డిజైన్లతో వస్త్రాలను సిద్ధం చేశారు. మహిళలకు పట్టు, పట్టుకాటన్ మిశ్రమ చీరలు హిట్‌గా మారగా, యువతకు జీన్స్, టీషర్టు, లెహంగాలు ప్రత్యేకంగా నచ్చుతున్నాయి. డిస్కౌంట్లు కూడా వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఒకటి కొంటే ఒకటి ఉచితం, పండుగ ఆఫర్, లక్కీ డ్రా అంటూ వ్యాపారులు కస్టమర్లను లాగుతున్నారు. పెద్ద షాపులు మాత్రమే కాకుండా, చిన్న దుకాణాలు కూడా పండుగ రద్దీతో కిటకిటలాడుతున్నాయి.

### ఫర్నిచర్ దుకాణాలు

ఇల్లు శోభించే ఫర్నిచర్ లేకపోతే ఆ ఇంటికి అందం అసంపూర్ణమే. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త హంగులతో వస్తున్న ఫర్నిచరన్ ను వ్యాపారులు కొనుగోలుదారులకు పరిచయం చేస్తున్నారు. ఇల్లు, వ్యాపార, వివిధ అవసరాలకు అనుగుణంగా తయారు చేసిన ఫర్నిచర్ ను మార్కెట్లో సిద్ధంగా ఉంచారు. వీటిపై దసరా సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్లు అందిసు _న్నారు. దీంతో ప్రజలు ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి షాక్..

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి

**డిండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి చేరారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు డిండి మండల కేంద్రము మీదుగా అచ్చంపేట జన గర్జన సభకు వెళ్తున్న సందర్భంగా డిండి మండల కేంద్రంలో కేటీఆర్ కు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇది కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ అని పేర్కొంటున్నారు.



# లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వద్ద ఘనంగా కుంకుమ పూజ..

## భారీగా హాజరైన మహిళలు..



**కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం ప్రాంగణంలో ఆదివారం కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత ఏడు రోజులుగా అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిత్యాన దాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, కోమటి భాస్కర్, రుద్రాభట్ల జితేందర్ శర్మ, రెడ్డిపల్లి వీరస్వామి, బండారు అరుణ్ గుప్త, కొల్లూరి శివప్రసాద్, రెడ్డిపల్లి సైదులు, కాపుగంటి గోపి, కాపుగంటి నరేష్, కొంపెల్లి సైదులు, చెరుకు వెంకన్న, కట్టంగూరు శివ, చెరుకు రాము, చెరుకు శ్రీను, గౌరీ, కోమటి భానుతేజ, శివ, హరీష్, మధు, వేణు, కార్తీక్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# వికలాంగులకు అండగా ఉంటాము

చిట్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



బిజెపి పార్టీ వికలాంగులకు పూర్తిగా అండగా ఉంటుందని పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా బొబ్బలి నాగేష్, బాదం శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నెబోయన మహాలింగం, పల్లె వెంకన్న, బోడిగే అశోక్, జయరాపు రామకిష్ట, కంచర్ల శంకర్ రెడ్డి, కందటి చంద్ర రెడ్డి, కన్నెబోయన మురళి, బెల్లి నరేష్, సిలివేరు నాగరాజు, దామరోజు నాగరాజు, మేకల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# యువ చైతన్య యూత్ నూతన కార్యవర్గం ఎంపిక

చిట్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



యువచేతనే యూత్ నూతన కార్యవర్గ న్ని స్థానిక మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా ఉడుగు నరేందర్, ఉపాధ్యక్షునీగా అక్కెనపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శిగా సాయి మణిదీప్, కోశాధికారిగా జడల గణేష్, గౌరవ అధ్యక్షునిగా జడల ధర్మేష్, గౌరవ సలహాదారు ఆవుల ఆనంద్, కార్యదర్శిగా ఏళ్ల సిద్ధార్థ, సహాయ కార్యదర్శి జనగ కార్తిక్, సోషల్ మీడియా ఇన్చార్జిగా ఆవుల ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నీల శివప్రసాద్, పోకూరి జగన్, పాశం నవీన్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, మల్లికార్జున్, ప్రశాంత్, నరసింహ చారి, ఖలీల్, ఖదీర్, కౌశిక్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం రాష్ట్రవ్యాప్త జన చైతన్య బైక్ యాత్ర

రాచకొండ ప్రభాకర్ టీచర్....



**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 28** ఈరోజు నల్లగొండ జిల్లా కేతపల్లి మండల కేంద్రానికి చేరుకుంది ఏడు రోజులు సుమారు 1300 కిలోమీటర్లు వివిధ జిల్లాలలో తిరిగి యువతను ప్రజలను జనచైతన్యం చేసి, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను వివరించడం జరిగింది. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని బాగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని యువతకు ఈ సందర్భంగాపిలుపునివ్వడం జరిగింది.రాచకొండ ప్రభాకర్ టీచర్ సామాజిక కార్యకర్త సూర్యాపేట జిల్లా.

## కొండమడుగులో అంబేద్కర్ 15వ జ్ఞానమాల

*బీబీనగర్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 15వ జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల నాయకులు కడెం పాండురంగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ల బాబు, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు చిన్న గల్ల అశోక్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుషపాక మల్లేష్, కాడిగళ్ల సురేష్, చిన్న గళ్ళ లింగస్వామి, చిన్న గళ్ళ



గణేష్, కాడిగళ్ల భూపాల్, చిన్న గల్ల లక్ష్మీ మ్రనారాయణ, రొంపి శ్రీరాములు, ఎడ్ల అశోక్, మంద శ్రీశైలం, మంద భాస్కర్, బొడ్డు శివ బాబు, చిలకగూడెం బాలరాజ్, బొడ్డు భాస్కర్, మంద ప్రవీణ్ తదితరులు

## పందులతో రైతులకు పరేషాన్ చెప్పినా పట్టించుకోని అధికారులు

*రామన్నపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

పందుల బెడదతో పలువురు రైతులు పరేషాన్ చెందుతున్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసే రైతుల పాలిట శాపంగా మారాయి ఇక్కడి పందుల గుంపు. బాధిత రైతు ఎదగాని రామస్వామి తెలిపిన వివరాల ప్రకారం తనకు ఉన్న ఏడెకరాల వ్యవసాయ భూమిలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న రైతులు సైతం వరి పంట వేసినప్పుడల్లా గత కొన్ని సంవత్సరాల నుండి పందుల సంచారంతో తీవ్రమైన నష్టాలను చవిచూడాల్సి వస్తుందని, ఈ పందుల బారి నుండి కాపాడాలని అధికారులకు పలుమార్లు విన్నవించిన వారు పట్టించుకోవడంలేదని రైతు రామస్వామి ఆదివారం విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుత



వర్షాకాల సీజన్లో పంట ఏపుగా పెరిగిన క్రమంలో సుమారు 50కి పైగా పందులు చేరి పంటను నాశనం చేశాయని, పందుల పెంపకం దారులకు ఈ విషయంపై సమాచారం చెప్పిన వారు దబాయింపులకు పాల్పడుతూ మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోమంటూ బదిలిస్తున్నారని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని రామస్వామి కోరారు.

## వయోవృద్ధుల సంక్షేమం కోసం ముందడుగు

*భువనగిరి ,సెప్టెంబర్ 28 ప్రభాతవార్తతెలంగాణ*

ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమీటీకి ఆదివారం నూతన ఎన్నికలు ఘనంగా జరిగాయి .రాష్ట్ర టి ఏఎస్ సి ఏ అధ్యక్షులు పొత్తూరి నర్సింహారావు ఆధ్వర్యంలో, ఎన్నికల అధికారిగా డాక్టర్ టీ. జ్ఞానేశ్వర్, సహాయ ఎన్నికల అధికారిగా యన్. వెంకటయ్య గౌడ్ నిర్వహించిన ఈ ఎన్నికలు, జిల్లా వృద్ధుల, వలంటీర్ సభ్యులకోసం సమర్థవంతమైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి దోహదపడతాయని విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు. అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా యెర్రగుంట వెంకటేశంను,ఉపాధ్యక్షులుగా కరిపె నర్సింగరావు, కె. సత్యనారాయణ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గా దర్గాయి నర్సింగరావు,సంయుక్త కార్యదర్శులుగా బండారు బిక్షపతి రెడ్డి, యెర్రగుంట విఠల్ లు,ఆర్గనైజింగ్ సెక్రటరీ గాపాశం రాములు గౌరవ సలహాదారు పూర్ణచందర్ రాజు, కార్యనిర్వాన కమిటీ



సభ్యులు దొంత సుమిత్ర, శ్రీరాం సత్తయ్య, గుంటి యాదగిరి, ఆర్. రామచంద్రారెడ్డి, యం. విష్ణుమూర్తి, యండి గౌస్, వి. బ్రహ్మాచారి, జెట్ట యాదగిరి, ఒగ్గు క్రిస్టోఫర్, రాపోలు సత్తయ్య, కె. రాము తదితరులు ఎన్నికైనారు.నూతన అధ్యక్షుడు యెర్రగుంట వెంకటేశం తమ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తానని,సమస్యల పరిష్కారంలో సమగ్ర ప్రణాళికను అమలు చేస్తానన్నారు.

## దివ్యాంగులకు దిక్సూచి భారత ప్రధాని నరేంద్ర మోడీ

*రామన్నపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

దివ్యాంగులకు దిక్సూచి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాచం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మండలంలోని వెల్లకి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, దివ్యాంగుల నాయకుడు డాక్టర్ ఎన్ .అశోక్ రాజకీయ రంగంలో దివ్యాంగుల పాత్ర అనే అంశంపై పరిశోధన చేసి ఇటీవలే గవర్నర్ తో పీ.హెచ్డీ డాక్టరేట్ పట్టాను అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కాచం వెంకటేశ్వర్లు ఆదివారం అశోక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇటీవల వెల్లంకి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు దివ్యాంగుల నాయకుడు డాక్టర్ ఎన్ అశోక్ ఇటీవలే గవర్నర్ తో పి.హెచ్డి కాన్వకేషన్ అందుకని సమాజానికి ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. తాను స్వయంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా వెల్లంకి గ్రామానికి వచ్చి దివ్యాంగుల ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు.భారతీయ జనతా పార్టీ దివ్యాంగులకు ఎప్పటికైనా అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరు దివ్యాంగులను అభివృద్ధి చెందుటకు కృషి చేయాలని. కోరతూ డాక్టర్.అశోక్ కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం అశోక్ ఏర్పాటు చేసిన బుద్ధ అంబేద్కర్



గ్రంథాలయాన్ని సందర్శించి అశోక్ ను ప్రశంసించారు. సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్న విధానాన్ని సమాజం మరువదని, డాక్టర్ అశోక్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్.అశోక్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి దివ్యాంగులను అభివృద్ధి చేసి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడని, వారి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని,భారత దేశం ఇచ్చే అత్యున్నత పురస్కారాలు పద్మశ్రీలతో దివ్యాంగులకు ఇచ్చి దివ్యాంగులను పావనం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగలయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు మైల నరసింహా షాగ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, జిల్లా కార్యదర్శి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులువనం అంజయ్య.మండల బిజెపి అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి,నకరికంటి మహేష్ చెరుపెల్లి శ్రావణ్, మొగిలి రమేశ్,గూడెల్లి దామోదర్,గంజి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎంఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, యొక్క శిబిరంలో గ్రామంలోని ఇంటి సర్వే నిర్వహించి గ్రామంలో ఎంత మంది నిరుద్యోగులు, ఉద్యోగులు, వృద్ధులు వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి.జ్యోతి, దుర్గం సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

## అధ్వాన్నంగా తయారైన రోడ్లు

### పత్తా లేని పి .ఆర్ (ఏ.ఈ)రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు తూట్లు

*రామన్నపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*





మారుమూల గ్రామాలను సైతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాల్లో మౌళిక సదుపాయాలను సమకూర్చడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంది. కానీ ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తూ సంబంధిత మండల స్థాయి అధికారులు నిరక్ష ్యల్లి వహిస్తుండడంతో అవి నీరు గారి పోతున్నాయి.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ నిధులతో ఏర్పాటు చేసిన సి.సి రోడ్లు తేలికపాటి వర్షాలకే అధ్వానంగా తయారై ప్రయాణానికి వీలు లేకుండా ఉన్నాయి. కనీసం వీటికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాల్సిన పంచాయతీరాజ్ శాఖ ఏ.ఈ జాడ మాత్రం కానరాకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రయాణికులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ వైపుగా వెళ్లే సీసీ రోడ్లు వర్షాల కారణంగా దెబ్బతిని ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నిత్యం ఈ రోడ్డు వెంట వందలాదిమంది రైల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా గుంతల మయంగా మారి ప్రయాణికుల పాలిట ప్రమాదకరంగా తయారయింది. అలాగే మండలంలోని జనం పల్లి, ఇస్కిల్ల, నీర్నెంల, కొమ్మాయిగూడెం, దుబ్బాక, మునిపంపుల, లక్ష్మాపురం తదితర గ్రామాల్లో ఉన్న సిసి రోడ్లు వర్షాలకు పూర్తిగా దెబ్బతిని ప్రయాణాలకు వీలు లేకుండా మారడంతో పలువురు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తా లేకుండా పోయిన సంబంధిత శాఖ ఏ.ఈ నిరక్ష ్యల్లపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, ప్రమాదకరంగా తయారైన రోడ్లను బాగు చేసేలా చర్యలు చేపట్టాలని మండల, ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు వర్షాల కారణంగా దెబ్బతిని ప్రయాణికులకు ఏమైనా ఇబ్బందులు కలిగిస్తున్నాయని పలుమార్లు ఈ రోడ్లపై ప్రమాదాలకు గురై ప్రయాణికులు గాయాల పాలైన సంఘటనలు కూడా ఉన్నాయని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వీటిపై దృష్టి సారించి ప్రమాదంగా ఉన్న ఈ సీ.సీ రోడ్లను మరమ్మత్తులను చేపట్టాలని జనం పల్లి మాజీ సర్పంచి, బిఆర్.ఎస్ మండల అధ్యక్షులు పోచబోయిన మల్లేశం అధికారులను కోరారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

*బీబీనగర్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆదివారం మండలంలోని జైన పల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేష్, పడమటి జగన్మోహన్ రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, బోయపల్లి గోపాల్ రెడ్డి , జిల్లా నాయకులు ఇంజమూరి ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసులాది రామచందర్, బిజెపి మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, కాసుల శ్రీకాంత్ గౌడ్, కమిటీ సభ్యులు తంతరపల్లి అమరలింగం గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మోతే జంగయ్య , తంతరపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకారం బ్రహ్మాచారి,మోతే కుమార్, నక్కిర్తి కొండలు తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి విద్య పై మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇంటర్నషిప్

వేములపల్లి, సెప్టెంబర్ 28(ప్రభాతవా

వేములపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వృత్తి విద్యపై పది రోజులపాటు ఇంటర్నషిప్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధీన సుజాత గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా సెలవులను పురస్కరించుకొని వృత్తి విద్య పట్ల అవగాహన కొరకు మిర్యాలగూడలో ఎంబిఏ మార్ట్, సూపర్ మార్కెట్ షాపులలో ఇంటర్నషిప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై నైపుణ్యం మరింత పెంపొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు 10 రోజులు పాటు వృత్యంతర శిక్షణ అంది స్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ కూడా ఇవ్వబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీన సుజాత ,ఒకేషనల్ టీచర్ రమేష్ పాల్గొన్నారు.





## మిర్యాలగూడ వార్త

## డీఎస్పీ రాజశేఖర్ రాజు కృషితో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

పోలీసులు శాంతి భద్రతలతో పాటు తమ విధుల నిర్వహణ, సామాజిక సేవా దృక్పథంతో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. సినీ హీరో కృష్ణ సాయి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణ సాయి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా త్రిపురారం మండలం కామారెడ్డి గూడానికి చెందిన రెమడాల నరసింహ కు 25వేల రూపాయల చెక్ ను ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధితుడికి డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సమక్షంలో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ సాయి మాట్లాడుతూ ప్రమాదంలో తమ ఎడమ చేయిని కోల్పోయి కుటుంబ పోషణ కడుకష్టంగా ఉన్న బాధిత కుటుంబానికి ఈ ఆర్థిక సాయం అందించడం సంతోషకరమన్నారు. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద



కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు చూపిన చొరవ అభినందనీయమని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం, పెద్దవూర ఎస్ఐలు కైగూరి నరేష్, వై ప్రసాద్ లతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డి తదితరులున్నారు.

## భగత్ సింగ్ ఆశయాలు సాధించాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



స్వాతంత్ర సమరయోధుడు. విప్లవ వీర కిశోరం షాహిద్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 118 జయంతిని పురస్కరించుకొని ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు. నూనుగు మీసాల వయసులోనే స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొని ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ గొప్ప దేశ భక్తుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్. కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న,ఐ ఎన్ ఎస్ ఏ ఎఫ్ జిల్లా నాయకులు సమీకాద్రి. శ్రీను. సైదులు. శ్రవణ్. వెంకటేశ్వర్లు. నాగరాజు. లలిత మంగమ్మ. పాల్గొన్నారు

## ఎస్టీ జాబితాలో లంబాడాలను తొలగిస్తే ఉద్యమం

మిర్యాలగూడ. 28 ప్రభాతవార్త

ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని కొందరు కుట్రలు చేస్తున్నారని, అలా చేస్తే దేశ వ్యాప్తంగా బంజారాల ఉద్యమం సాగుతుందని మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ సెంటర్ కమిటీ మెంబర్ బాణావత్ రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుంచి బంజారాలను తొలగించాలని మాజీ ఎంపీ సోయంబాబురావు, వెలగం వెంకట్రావులు ప్రకటించడం సరైంది కాదన్నారు. అతి తక్కువ జనాభా ఉన్న ఆదివాసులు, కోయల కోసం బంజారాలను అన్యాయం చేసేందుకు చూస్తే ఊరుకోబమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల మంది బంజారాలు ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచే సత్తా ఉందన్నారు. ఆదివాసీలు, చెంచులు, కోయలు, బంజారాల మధ్య తగాదాలు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.



రాజ్యాంగం ప్రకారం 10 శాతం రిజర్వేషన్ పొందామని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బాబురావు, వెంకట్రావులపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బంజారాల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రెడ్యానాయక్, నేత్యా, భాస్కర్ నాయక్ , కిషన్, చంద్రు, నరేష్, వెంకటేష్, మురళి, నగేష్, కుమార్, రవిలు ఉన్నారు.

## రైస్ మిల్లర్స్ నూతన కార్యవర్గం... అధ్యక్షులు కార్యదర్శులుగా

## గౌరు శ్రీనివాస్ వెంకటరమణ చౌదరి ఏకగ్రీవం

....మిర్యాలగూడ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం 2025 27 స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగాయి. ఎన్నికల అధికారిగా రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పందిరి రవీందర్ వ్యవహరించారు. మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్, కార్యదర్శి 1 బోగవెల్లి వెంకటరమణ చౌదరి (బాబి), కార్యదర్శి టు గా పోలిశెట్టి ధనుంజయ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిల్లర్స్ ఎన్నికల్లో మొత్తం 90 ఓటర్లు.. ఉపాధ్యక్ష పదవి కోసం మా శెట్టి శ్రీనివాస్, గోళ్ళ రామ శేఖర్ లు పోటీ పడగా జరిగిన ఎన్నికల్లో మా శెట్టి శ్రీనివాస్ కు 15 ఓట్లు, రామ్ శేఖర్ 69 ఓట్లు రాగా రామ్ శేఖర్ విజయం సాధించారు. కోశాధికారి పదవికి జరిగిన ఎన్నికల్లో చిల్లం చర్ల శ్రీనివాస్, గందె రాము పోటీ పడగా శ్రీనివాస్ కు 42 ఓట్లు, రాముకు 44 ఓట్లు వచ్చాయి దీంతో రాము కోశాధికారిగా విజయం సాధించినట్లు ప్రకటించారు. 10 మంది డైరెక్టర్ల పదవి కోసం 30 నామినేషన్లు రాగా "డ్రా" పద్ధతిలో పది మందిని ఎంపిక చేశారు.గౌరు శంకర్, నీలా పాపారావు, పోతుగంటి కృష్ణ, మలిగిరెడ్డి మాధవ రెడ్డి, రాయిని శ్రీనివాస్.కొమ్మన పట్టాభిరామ్ గుంటి గోపి, ఆతుకూరి గురునాథం,గుర్రం వెంకటరత్నం,. శ్రీరంగం నర్సయ్య ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రవీందర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, గుడిపాటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చిలంచర్ల విజయ్ కుమార్, మంచుకొండ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ భార్గవ్, తదితర రైస్ మిల్లర్లు, పాల్గొన్నారు. కొత్త పాలకవర్గం కు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపించారు.

# ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలి

ఎస్సీ ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

యూరియా కొరకు ధర్నా చేసిన ఘటనపై ఈ నెల 9న వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సాయి సిద్దును విచారణ పేరుతో పిలిపించి కులం పేరుతో దూషించడమే కాకుండా, థర్డ్ డిగ్రీ ప్రయోగించి న ఎస్సైని వెంటనే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ను ఆదేశించారు. తనను కులం పేరుతో దూషించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణ రహితంగా కొట్టిన విషయమై ఎస్సీ ఎస్టీ కమిషన్ కు చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని ఆదివారం బాధితుడు సాయి సిద్దు స్వగ్రామమైన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాకు వెళ్లి న కమిషన్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కారణంగా కొట్టడమే కాకుండా వారి కుటుంబ పై తీవ్ర పదజాలంతో దూషించడం థర్డ్ డిగ్రీని ప్రయోగించి కంచె చేను మేసిన చందంగా పౌర హక్కులను కాలరాసారన్నారు. అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసేందుకు ప్రజలు పోలీసుల దగ్గరికి వెళ్తే పోలీసులు ఇలా ప్రవర్తిస్తే ఎవరికి చెప్పుకోవాలన్నారు. ఎవరైనా తప్పు చేస్తే శిక్షి ంచేందుకు చట్టం ఉందని కొట్టవలసి అవసరం లేదని కొట్టి అధికారం కూడా పోలీసులకు లేదన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రితో మాట్లాడుతానని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ ఇంచార్జ్ మంత్రి అడ్లూ రు లక్ష్మణ్ తో ఫోన్ లో మాట్లాడిన ఆయన ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడంతోపాటు, బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి బాధితుడికి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కమిషన్ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట



ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాథోడ్ రాంబాబు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి చ త్రు నాయక్, డిఎస్పి రాజశేఖర్ రాజు, తహశీ ల్దార్ జవ హార్ లాల్ తదితరులున్నారు.

## మహా చండి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

తిరుమలగిరి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త.

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఏడవ రోజు ఆదివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు మహ చండి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా అర్చకులు భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా చండి దేవిగా అమ్మవారిని అలంకరించి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఆదివారం రాత్రి అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో 200 మందికి అన్నదానం నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పై నరేష్ రాపాక సోమేష్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ మహిళలు కమిటీ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవతల కార్యసిద్ధి శ్రీ చండీ మహాదేవిగా అమ్మవారు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

దేవతల కార్యసిద్ధి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, మహాలక్ష్మి ్మ, మహాకాళి, మహా సరస్వతి త్రిశక్తి స్వరూపినిగా ఉద్భవించిన అమ్మవారిని దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా 7రోజు ఆదివారం నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రీ మహా చండీ దేవిగా అలంకరించారు, ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రీ చండీ అమ్మ వారిలో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారని శ్రీ మహా చండీ అనుగ్రహం వలన విద్యా కీర్తి సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారుతారని



కోరిన కోరికలు సత్వరమే నెరవేరుతాయని నమ్మకంతో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కమిటీలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి ౦చి తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ



రామకోటేశ్వరరావు, కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కే సూరిబాబు, కట్ట గణేష్ రెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, కొణతం రామిరెడ్డి, భువనగిరి అంజయ్య,పోలా విశ్వనాథం, గొల్ల శీను, రాచకొండ శ్రీనివాసరావు, గుంటూరు మధు, గుంటూరు శీను, చిత్తనూరి రామకృష్ణ, బాలెన సైదులు, తదితరులు పాల్గొన్నారు

# దుర్గమ్మ ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి



*హుజూర్నగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*

అమ్మలగన్న అమ్మ దుర్గ మ్మ ఆశీస్సులతో అంద రూ సుభిక్షంగా సంతోషం గా ఉండాలని పలువురు నాయకులు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ని 18 వ వార్డు లో గల పీర్ల చావిడి సెంటర్లో విజయ దశమి సందర్భం గా దేవి నవరాత్రుల ఉత్స వాలలో భాగంగా కనకదుర్గ మ్మ విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ వారు మాట్లాడుతూ నవ రాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యు లకు ప్రత్యేక అభినందనలు తెలి పారు. అనంతరం స్థానికులకు భక్తులకు అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎండి అజీజ్ పాషా, జక్కుల మల్లయ్య సమ్మెట సుబ్బరాజు, చిట్యా ల అమర్నాథ్ రెడ్డి, నరసిం హచారి ,కోల మట్టయ్య, చారి, చంద్రశేఖర్, హైమేష్ ఉత్స వ కమిటీ నిర్వాహకు లు, పాల్గొన్నా రు

# మేళ్ళచెర్వు మండలంలో రిజర్వేషన్లు

*మేళ్ళచెర్వు సెప్టెంబరు28 ప్రభాత వా*

మ్తండలంలో ఉన్న 16 గ్రామపంచాయితీల సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లను అధికారులు ఖాయం చేశారు. బి.సి. మహిళ మేళ్లచెర్వు, కందిబండ, వెల్లటూరు, ఎస్.టి. మహిళ హేమ్లా తండా, ఎస్.సి. మహిళ రామాపురం, ఒ.సి. మహిళ మంగలికుంట తండా, యతిరాజపురం తండ, బి.సి. జనరల్ నల్లబండగూడెం, రేవూరు, వెంకట్రామపురం, ఎస్.టి. జనరల్ రామాంజనేయ తండా, దుబ్బ తండా, జగ్గు తండా, ఎస్.సి. జనరల్ వేపలమాధారం, ఓ.సి. జనరల్ కప్పలకుంట తండా, యర్రగట్టు తండా, ఎంపిపి, బిసి మహిళ, జెడ్.పి.టి.సి. బి.సి. మహిళ రిజర్వేషన్లు ఖాయం చేసినట్లుగా అధికారులు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :*

 ్ పట్టణంలోని నాటి వేవేక వర్ధిని జూనియర్ కళాశాల మొదటి బ్యాచ్ స్టూడెంట్స్ ఆదివారం లక్ష్మి ్మ నర్సింహా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 20002002 లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం సంతోషంగా సంబ రంగా నిర్వహించారు. నాడు తమకు బోధించిన అధ్యాపకులను ప్రేమతో ఆహ్వానించి శాలువా తో సత్కరించి ఆశీస్సులు పొంది అనంతరం ఒకరి నొకరు ఆత్మీ యంగా పలకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకొని సంతోషం గా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో. మంచి కంటి సత్యనారాయణ, బెల్లంకొండ ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాస్, రమణారెడ్డి, నాగుల్ మీరా, ఖాసిం, సీఐ సురేష్, చంద్రశేఖర్ డాక్టర్ రామిశెట్టి శ్రీనివాస్, సతీష్, హసన్, మస్తాన్, సాయి, కాశి, వసంత కల్పన, లత, రాధిక, సుమలత, పాల్గొన్నారు

# ఘనంగా భగత్ సింగ్ జయంతి



*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్118వ జయంతిని నేరేడుచర్ల లో ఆదివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయడు, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరు మల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ అనంత ప్రకాష్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ వినయ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*పాలక వీడు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు అన్నారు, ఆదివారం పాలకవీడు మండలం భవానిపురం లోని డెక్కన్ సిమెంట్ లేబర్ కాలనీ లో నిర్వహించిన పోలీసు ప్రజా బరోసా కార్యక్రమము లో ఆయన మాట్లాడుతూ పని చేసే వద్ద ఏదైనా సమస్య లు ఉంటేపోలీసు వారిని సంప్రదించాలని అవసరమయితే డయల్ 100 కు ఫోన్ చేసి తక్షణ న్యాయం పొందవచ్చని తెలిపినారు. ఎలాంటి మత్తు పదార్దాలకు బానిస కావద్దని, ప్రజాశాంతి కి బంగం కలిగించే విదముగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన యెడల ఊపేక్షించకుండా వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో పాలకవీడు నేరడుచర్ల గరిడేపల్లి ఎస్ఐ లు రువ్వ కోటేష్, రవీందర్, నరేష్ లుపాల్గొన్నారు

# దేశ సేవలో ఆర్ఎస్ఎస్ పాత్ర గొప్పది

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 28,*



దేశ, సామాజిక సేవలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ ) పాత్ర గొప్పదని ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ వారణాసి కిషోర్ అన్నారు. ఆదివార పట్టణంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో 2 వ వార్డ్ పరిధిలో మల్లన్న నగర్ కాలనీలో (ఆర్ ఎస్ ఎస్) ఆవి ర్భవించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల్లో మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆర్ఎస్ ఎస్ లో!!చేరి దేశ సేవలో నిమగ్నం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవహ సము ద్రాల సంతోష్ కుమార్, సహ కార్యవాహ రాపోలు నాగ ప్రవీణ్, చిన్నపల్లి నరసింహ, ఇందిరాల రాంబాబు, గొట్టే !!కిర ణ్ జక్కుల శ్రీకాంత్, చెక్కల అంజి, కాలని వాసులు తదిత రులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# నిరుపేద అనారోగ్య కుటుంబానికి మోతిలాల్ భరోసా



*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి పాలకవీడు మాజీ జెడ్ పి టి సి మాలోత్ మోతిలాల్ నాయక్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిభరోసా కల్పించారు. తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన దీరావత్ శిరీష నేరేడుచర్ల లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శిరీష కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఇప్పటికే శక్తికి మించి వేలాది రూపాయలు ఖర్చు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన మోతిలాల్ ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ తన వంతు ఆర్థిక సహకారంతో పాటుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కూడా పరిహారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహకారం అందించిన మాజీ జెడ్పిటిసి మోతిలాల్ కు శిరీష కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బెట్టే తండా గ్రామ శాఖ అధ్యక్షులు బండవత్ నాగేష్ నాయక్ బండవత్ శ్రీను మాలోతు శ్రీను బండవత్ కిషన్ మాలోతు నాగేశ్వరావు మాలోతు నాగు ధీరావత్ మంగ్య బండవత్ నాని డాక్టర్ సందీప్ మలోతు సందీప్ నాయక్ మలోతు ప్రసాద్ నాయక్ ధీరవత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా సాయిబాబా జన్మదిన వేడుకలు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం ఆవరణలోని శ్రీ సాయి మందిరంలో సాయిబాబా జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా సాంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, ఆలయ పూజారులు రవికుమార్, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక హారతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులు సాయి నామస్మరణతో పరవశించిపోయారు, భక్తులతో ఆలయం కిటకిటలాడింది, అనంతరం స్థానిక ప్రముఖ వ్యాపారవేత్తలు భువనగిరి అంజయ్య కళావతి, గజవెల్లి వెంకటేశ్వర్లు నాగలక్ష్మి ్మ దంపతుల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం సత్యనారాయణ రెడ్డి, రాచకొండ రామ్మోహన్ రావు, గుండా సత్యనారాయణ,కంది బండ శ్రీనివాసరావు,గొల్ల శీను, నీల శ్రీనివాస్, ఇనపాల పిచ్చిరెడ్డి, కే సూరిబాబు, అల్లు నాగభూషణం, ఊటుకూరు నటరాజ్, మర్రు శ్రీనివాసరావు, రాచకొండ అంజయ్య, కంది బండ హరి, రాచకొండ విజయ్, చిత్తనూరి రామకృష్ణ, గుంటూరు మధు, ఒరుగంటి గణేష్, అమరలింగం, మాధవరెడ్డి, ఉప్పల కృపాకర్, అరి బండి కిరణ్, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు

# కుర్రారం చెరువు వద్ద ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

- దుర్గామాత కు ప్రత్యేక పూజలు
- అన్నదానం ప్రారంభించిన బీర్ల

**రాజాపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

రాజపేట మండలం కుర్రారం చెరువు అలుగు వద్ద ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. రైతులు ప్రజలతో కలిసి గంగమ్మ తల్లికి నమస్కరించి ప్రజలను రైతులను చల్లంగా చూడాలని వేడుకున్నారు.కురారం చెరువు కట్ట మత్తడి చివర్లో కూలిపోవడంతో ప్రభుత్వ బీర్లు ఐలయ్య కట్టను ఏర్పాటు చేయగా రైతులు ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు.ఈ సందర్భంగా రాజపేట మండలంలోని దూది వెంకటాపురం, రఘునాథపురం,రాజపేట,రేణిగుంట,శ్రీదేవి శరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువుతీరిన దుర్గామాత అమ్మవారల వద్ద అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు.





నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.రాజపేట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రరైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్,స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారిగౌడ్, రాజపేట పట్టణశాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్,బొద్దుల నగేష్,బైర పాండు,బొంతు సుధాకర్,పాండవుల బసవరాజు గౌడ్, బూత్కూరు నరసింహారెడ్డి,రాక్స్ యూత్ సభ్యులు, మొహరం కమిటీ సభ్యులు,కురారం గ్రామరైతులు ప్రజలు పాల్గొన్నారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ కుర్రారం చెరువు మత్తడి వద్దకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెళ్లడం రైతులకు ప్రజలకు ఆనందాన్ని కలిగించింది.

## శ్రీ వాసవి సత్రం, లోటస్ టెంపుల్ అధ్యక్షులు వెంకట్ నర్సయ్య కు సన్మానం

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి చెంతన ఉన్న శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం లోటస్ టెంపుల్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బెజగం వెంకటనరసయ్యను ఆదివారం ఐవిఎఫ్ ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, ఐవిఎఫ్ జిల్లా పొలిటికల్ చైర్మన్ లింకలపల్లి శ్రీనివాసులు శాలువాతో సత్కరించి అభినందించారు.ప్రధానకార్యదర్శి ఉప్పల రమేష్, కోశాధికారి బచ్చు చండేశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులను కూడా సత్కరించి అభినందించారు. నూతన కార్యవర్గంతో సత్రం టెంపుల్ మరింత అభివృద్ధి చెందాలని శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి భక్తులకు ఎనలేని సేవలందించాలని ఈ సందర్భంగా తమ వంతు సహకారం కూడా అందించనున్నట్లు వారు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయం,సత్రం సమస్యల ఊబిలో నుండి బెజుగం వెంకటనరసయ్య బృందం అతి తక్కువ సమయంలో బయటకు తీసుకువచ్చి నిజమైన అమ్మవారి సేవకులను, దాతలను ప్రోత్సహిస్తారని వారు అన్నారు. అద్భుత పాలకవర్గాన్ని ఎన్నుకున్నందుకు ఈ.సి సభ్యులందరికీ అంజయ్య స్వామి లంకలపల్లి శ్రీనివాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## నూతన గృహ ప్రవేశం లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహారెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ల పరమేష్ యాదవ్, గోవిందా చారి,నల్ల శ్రీకాంత్,పాండు,తాటికొండ నరసింహులు,పీడిశెట్టి భాస్కర్,రామ్‌రెడ్డి,రవీందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ శివరామకృష్ణ భజన మండలి సభ్యులకు హాయ్ ఘన సత్కారం

**రాజాపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



రాజపేట మండలం బేగంపేట గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో రాజపేట శ్రీ శివరామకృష్ణ భజన మండలి బృందాన్ని హరే రామ హరేకృష్ణ భక్త బృందం చేనేత శాలువలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అఖండ హరినామ సంకీర్తన మహోత్సవ, 100వ, హరినామ సంకీర్తన హరేరామ హరేకృష్ణ భక్తబృంద ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొని భజన కార్యక్రమం నిర్వహించినందుకు చెడదీపు సత్యనారాయణ కృతజ్ఞతలు చెప్పారు.అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మార్త జగదీశ్వర్,బెజుగం నాగభూషణం, నంగునూరు రాజు, ఉప్పల శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు,బుడమ సత్యనారాయణ,బెజగం చంద్రశేఖర్, నంగునూరు సోమయ్య, ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## యాత్రికుల సేవలో తెలంగాణ యాదాద్రి రెడ్ల సంక్షేమ సంఘం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్టలో రెండు దశాబ్దాలుగా యాత్రికుల వసతి కల్పనలో తరిస్తోంది తెలంగాణ యాదాద్రి రెడ్ల సంక్షేమ సంఘం.దాదాపు మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో 4 అంతస్తుల భారీ భవనంతో నిర్మితమైన ఈ సంఘం అనతి కాలంలోనే శ్రీ స్వామివారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు కొండ దిగువన చక్కని వసతి సౌకర్యాన్ని కల్పిస్తూ మన్ననలు పొందుతోంది.నూట ఇరవై కు పైగా ఏసి,నాన్ ఎసి గదులు ఉన్నాయి.పేద,మధ్యతరగతి వర్గాలకు అందుబాటు కిరాయిలతో వసతి కల్పిస్తోంది.ఈ భవనంలోనే బ్యాంకెట్ హాల్ కూడా ఉంది.పెళ్లిళ్ల శుభకార్యాలకు ఇది పేరుగాంచింది.భవనం వెనుక వైపు వేలాదిమందికి సరిపడు ఫంక్షన్‌హాల్ కూడా ఉంది.కేవలం రెడ్డి వర్గానికే కాకుండా అన్ని వర్గాల వారికి వసతి సౌకర్యం కల్పించడం విశేషం.పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టలో శ్రీశైలం లో మాదిరిగా సత్రాలు ప్రారంభమైన తొలి నాళ్లలో ఏర్పడిన సత్రం ఈ రెడ్డి సత్రం.




## భువనేశ్వరి దేవిగా అమ్మవారి దర్శనం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అమ్మవారు భువనేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రాత:కాల పూజ,పారాయణం,మధ్యాహ్న పూజ,సాయంత్రం నవవర్ణ పూజ,నీరాజనం మంత్రపుష్పం,కుంకుమార్చన తీర్థ ప్రసాద వినియోగాలు జరిగాయి.ఆలయ ఈవో రవి నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో లబ్ధిదారుడు దండ్ల నరేష్ చందన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం పట్టుబట్టలు, యటను అందజేశారు.నియోజకవర్గంలోని అర్హులైన కుటుంబాలు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. రెండో విడతలో మరికొంతమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు,సుంకరి విక్రమ్, కర్రే అజయ్, అందె అఖిల్,పర్రె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ కు ఘన సత్కారం

**రాజపేట,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



మదర్‌డైరీ డైరెక్టర్ గా భారీ మెజారిటీతో గెలిచిన సందిల భాస్కర్ గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ ఘనంగా సత్కరించి అభినందించారు.ఆదివారం రాజపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి గౌడ్,టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలక్ష్మి, పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం,జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్,ఆలేరు మార్కెట్‌కమిటీ మాజీడైరెక్టర్ గుర్రం నర్సింలు,బొంగుని ఉప్పలయ్య, లక్ష్మణ్ నాయక్,రాముల నాయక్,బిలకుదురు రాజు,మర్ల నాగరాజు, యాదగిరి గౌడ్,సత్యనారాయణ,గజ్జల రాజు,గుర్రం బాబు,కోయ బాలరాజు, లక్ష్మణ్ నాయక్,శంకర్‌నాయక్,బండ దత్తాత్రి నాయకులందరూ పాల్గొన్నారు.

## ఎస్ టి ఓ గా నియామకమైన సంపతి నరేష్

*నాగారం సెప్టెంబర్ 28 ప్రభాత వార్త.*



మండల పరిధిలోని వ నిగిరి గ్రామానికి చెందిన సంపతి నరేష్ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించినటువంటి గ్రూప్ టు ఫలితాల్లో ఎస్ టి ఓ గా నియవి ుతులయ్యారు ఈ సందర్భంగా ఎస్ టి ఓ. గా నియమితులైన సంపతి నరేష్ మాట్లాడుతూ తాను ఎస్టిఓ గా నియవి ుతులైనందుకు సం తోషపడుతున్నానని తెలిపారు తనకు చిన్ననాటి నుండి సపోర్ట్ గా నిలిచిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సంపత్ నరేష్ ఎస్ టి ఓ గా నియమితులైనందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎక్సైజ్ ఎస్ఐ లుగా ఇద్దరూ ఎంపి

*మోతె, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త..*





రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో మోతె మండలానికి చెందిన ఇద్దరు యువకులు ఎక్సైజ్ ఎస్ఐలుగా ఎంపికయ్యారు. అన్నారంగూడెం గ్రామానికి చెందిన పోటు సంకీర్త్ సిరికొండ గ్రామానికి చెందిన గుణగంటి సతీష్ , ఎక్సైజ్ ఎస్ఐ లుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## కామ్రేడ్ వేముల పెద లింగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలి

*నాగారం సెప్టెంబర్ 28 ప్రభాత్త వార్త.*



సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ వేముల పెద లింగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో కామ్రేడ్ వేముల పెద లింగయ్య 2వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ వేముల పెద లింగయ్య కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి నాయకత్వంలో పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారని, కూలీల రేట్ల కోసం, సారా వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన లింగయ్య ముందుండి నడిచేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమక్రసీ నాయకులు కామ్రేడ్ బయ్యం పెద్ద లింగయ్య, వేముల అవిలయ్య, కాసం వీరయ్య, వయ్య జానయ్య, మరిపల్లి సాయిలు, మరిపల్లి మల్లయ్య, కొండ నాగరాజు,, కడారి సైదులు, కొత్తపల్లి ఎల్లయ్య, సంజీవ, ఏనుగుల లింగస్వామి, వేముల సురేష్, బాషబోయిన రమేష్, పెరుమాళ్ళ లక్ష్మయ్య, వేముల గణేష్, అనంతోజు నాగరాజు, భాస్కర్, లింగమూర్తి, సోమయ్య, శేఖర్, సతీష్, సమద్‌పాషా, పవన్, కాత నరేష్, రాజు, జానీ ,వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసిన కమిటీ సభ్యులు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 28(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలో షేక్ మహబూబికు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారంగా ఈ రోజు కమిటీ సభ్యులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఇంటి పునాదికి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, అధికారులకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బిల్లులు సకాలంలో అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, వేణు,ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలంలోని జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు ఖరారు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 28(ప్రభాత వార్త):*

జాజిరెడ్డిగూడెం మండలంలోని జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు అధికారికంగా ప్రకటించబడ్డాయి. ఎన్నికల కోసం అన్ని స్థానాలను జనరల్, ఎస్సీ, బీసీ, ఎస్టీ మరియు మహిళా కేటగిరీల ప్రకారం కేటాయించినట్లు అధికారులు తెలిపారు. జాజిరెడ్డిగూడెం మండల జడ్పిటిసి (జనరల్ మహిళ), ఎంపీపీ జనరల్ గా నిర్ణయించారు. ఎంపీటీసీ స్థానాల రిజర్వేషను అర్వపల్లి జనరల్, జాజిరెడ్డిగూడెం జనరల్ మహిళ, తిమ్మాపూర్ ఎస్సీ జనరల్, పర్సాయపల్లి బీసీ జనరల్, కాసర్లపహాడ్ బీసీ జనరల్, అడివెంల బీసీ మహిళ, కోడూరు ఎస్సీ జనరల్, కొమ్మాల జనరల్ గా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల వారీగా సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు అడివెంల ఎస్సీ జనరల్, అర్వపల్లి జనరల్, బొల్లంపల్లి బీసీ మహిళ, జాజిరెడ్డిగూడెం జనరల్, కాసర్లపహాడ్ బీసీ జనరల్, కోడూరు బీసీ మహిళ, కోమటిపల్లి జనరల్ మహిళ, కొమ్మాల జనరల్, కుంచమర్తి ఎస్సీ జనరల్, లోయపెల్లి బీసీ జనరల్, మాన్యతండా ఎస్టీ మహిళ, పర్సాయపల్లి ఎస్సీ జనరల్, రామన్నగూడెం బీసీ జనరల్, సూర్య నాయక్ తండ ఎస్టీ జనరల్, తిమ్మాపురం ఎస్సీ మహిళ, ఉయ్యాలవాడ బీసీ మహిళ, వేల్పుచర్ల జనరల్ మహిళగా రిజర్వు చేసినట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలు పెట్టాయి. ఒకవైపు గ్రామాల్లో బతుకమ్మ, దసరా పండుగ వాతావరణం నెలకోగా, స్థానిక ఎన్నికల హడావుడితో పల్లెల్లో మరింత సందడిగా మారింది.

## దుర్గామాత పూజలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయుకులు గుడిపల్లి

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్28 (ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెంలోని పాతబస్తీ కాలనీలో 7వ రోజు అమ్మవారు శ్రీ మహా చండి దేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. ఈ రోజు కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి పూజలో పాల్గొని అమ్మవారిని అందరిని మంచిగా చూడాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య,దుర్గామాత కమిటీ సభ్యులు కూరం రాంబాబు, కొమ్ము విజయకుమార్ రింగు శివ, రింగు మధు స్వామి, గోళ్ళ శ్రీను, ఆర్య, దేవరకొండ సర్దార్, మహంకాళిశ్రీను, బన్నీ, మరియు నిరంజన్, నిమ్మల కుమార్, దాసరి నిఖిల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## తిరుమలగిరి పట్టణ రజక యువజన కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న మరియు సంఘం పెద్దల సమక్షంలో తిరుమలగిరి రజక యువజన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడు గా ఆమనగంటి వెంకటేష్,ఉపాధ్యక్షుడగా పులిమామిడి నాగరాజు,ప్రధాన కార్యదర్శి గా దామెరనరేష్,కోశాధికారి గా పులిమామిడి మహేష్,ప్రచార కార్యదర్శిగా ఆమనగంటి రాము,సహ ప్రచార కార్యదర్శిగా ఆమనగంటి కృష్ణా,గౌరవ అధ్యక్షుడు గా పులిమామిడి నరేష్,గౌరవ సలహాదారు గా పులిమామిడి నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

## తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం పోస్టల్ ఆవిష్కరణ

*తిరుమలగిరి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ని సూర్యాపేట జిల్లా కన్వీనర్ వడగండ్ల సాయి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి సుద్దాల నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ మరియు అమిషాలు కలిసి ఆర్ఎస్ఎస్ ఏజెండాను కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు కార్పొరేట్ శక్తులకు భారతదేశంలో ప్రభుత్వ పరిశ్రమలను నిర్వీర్యం చేసే అదాని,అంబానీలకు సంపదను దోచిపెట్టే మార్గం సులభతరం చేశారన్నారు. ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు ఎల్ఐసి ఎన్టిపిసి రైల్వే విమానం పోర్టుల్లో ఆహ్వానించారని అన్నారు. ఇది గాక బ్యాంకుల్లో లక్షల కోట్ల రూపాయలు దోచుకుతిన్న అదాని, అంబానీలకు రుణాలు మాఫీ చేసారన్నారు.చివరకు ఢిల్లీలో ఎర్రకోటను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పాజెప్పారన్నారు. గుల్లపెల్లి వెంకటేష్ మాట్లాడుతూ 1992 లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఆనాటి ప్రధాని పి వి నరసింహారావు నూతన ఆర్థిక విధానాలను అమల్లులోకి తీసుకరావడం జరిగింది నూతన ఆర్థిక విధానల్లో భాగంగా కొత్తగా రెగ్యులర్ ఉద్యోగాలకు అవకాశం కల్పించకుండా ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ పద్ధతి లో ఉద్యోగాల నియామకాలను తీసుకొచ్చారు అన్నారు.ఎప్పటికైనా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, రెగ్యులైజేషన్ చెయ్యాలన్నారు కనీస వేతనం 26వేయిల రూపాయలు ఇవ్వాలన్నారు కనీసం వేతన చట్టం అమలు చెయ్యాలి అని కార్మికుల పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రధానమైన డిమాండ్ల తో వచ్చే నెల అక్టోబర్ 12 తేదీన జరగబోయే ఆవిర్భావ సభ విజయవంతం చెయ్యాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రజా స్వామిక కార్మిక సంఘం నాయకులు పాలెపు నాగేందర్, సంపంగి సారయ్య చేరాల వెంకటేశ్వర్లు ముత్తమ్మ పాలెపు సతీష్ మరియు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## పూలకు బలే గిరాకీ

తిరుమలగిరి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా బంతిపూలకు తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో మహిళలు కొలహాలంగా కనిపించారు గతంలో అయితే బతుకమ్మకు తంగేడు గునుగు పువ్వు లతో బతుకమ్మలను తెల్చుకునేది కాలక్రమమైన తంగేడు చెట్లకు పువ్వులు లేకపోవడంతో నేటి మహిళలు బంతిపూలతో బతుకమ్మలను పేర్చొన్నారు. నేడు జరిగే సద్దుల బతుకమ్మకు తెలంగాణ చౌరస్తాలో మహిళలు వరుస సంఖ్యలో నిలబడి పువ్వులను ఖరీదు చేసుకొని తీసుకెళ్తున్నారు మహిళలందరూ ఒకేసారి పోల వద్దకు రావడంతో పోలహాలంగా కనిపిస్తుంది.

## దుర్గమ్మ తల్లికి త్రిశూలం, ఖడ్గం బహుకరణ

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభత వార్త.



మున్సిపాలిటీలోని లక్కారం గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గమ్మ తల్లికి ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ఆదివారం త్రిశూలం, ఖడ్గం బహూకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండాలని, పంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారు ఆశీర్వదించాలని వేడుకున్నట్లుగా తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు త్రిశూలం, ఖడ్గం దాత ఆకాష్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభత వార్త.



బస్టాండు ఆవరణలో ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి వేణుగోపాల్ రెడ్డి సూచన మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారి సుధాకర్ ఆదేశాలతో శ్రీసాయి ఆర్ట్స్ అకాడమీ కళాకారులు పల్లె సుద్దులు కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ విషయాల గురించి, సుఖ వ్యాధులు, రక్తదానంలో ఉన్న ప్రత్యేకతల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఆర్జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ బాలజ్యోతి, లింకు వర్కర్ భాగ్యలక్ష్మి తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులను నిర్వహించుకోవాలి

చిట్యాలరూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త



:దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే దేవిశరన్నవరాత్రులను ప్రతి ఒక్కరు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో కొలువుదీరిన శ్రీకనకదుర్గ అమ్మవారు ఏడో రోజు ఆదివారం శ్రీమహాచండి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి దుర్గమ్మ ఆశీస్సులు పొందారు. నిర్వాహకులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన శ్రీకనకదుర్గమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో కొలవాలని, జగన్మోహిని అమ్మవారు వరాలు ప్రసాదించాలని కోరుకోవాలన్నారు. దుర్గమ్మ ఆశీస్సులు అందరిపైన ఉండాలని, నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో విలసిల్లాలని ఆయన వేడుకున్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, దేవాలయం చైర్మన్ ఒర్సు రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, మారగోని ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు పాల్గొన్నారు

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభత వార్త.



దేశభక్తిని పెంపొందించడానికి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ప్రధాన వక్త కెవిబి కృష్ణారావు తెలిపారు. డాక్టర్ కేశవరావు బలీరామ్ హెడ్గే వార్ 1925 లో స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు ఈ విజయదశమి పర్వదినము నకు 100 సంవత్సరములు పూర్తి చేసుకుంటున్న సందర్భం ను పురస్కరించుకొని శతాబ్ది ఉత్సవాలు చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్క్ ఆవరణలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానవక్త గా కె. వి.బి. కృష్ణారావు, తెలంగాణ ప్రాంతా సంఘటన మంత్రి (ఎ.బి.వి.పి) తోట లవన్ కుమార్ రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి ని కలిగి ఉండి హిందుత్వ పౌర నియమావళిని పాటించాలని, సమాజ హితం కోసం అందరిని కలుపుకొని పోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది స్వయం సేవకులు పాల్గొన్నారు.

## మహా చండీ దేవిగా దుర్గమ్మ

చిట్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



స్థానిక కనకదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా పసుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్ పాల్గొన్నారు. నేడు సరస్వతి పూజ : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల కనకదుర్గ ఆలయంలో సోమవారం బాల బాలికలచే సరస్వతి పూజ జరుగుతుందని ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఆలయ ఆవరణలో సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వృద్ధ చేనేత కార్మికులకు ఘన సన్మానం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27

తెలంగాణ జాతిపితగా హ్యాపీగాంచిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శనివారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో వృద్ధ చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యం కార్యక్రమంలో వృద్ధ చేనేత కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు వరమ్మ రాంరెడ్డి, కొంపల్లి సైదులు,కట్టంగూరు సత్తయ్య, పోచం వెంకటేశ్వర్లు, రాపోలు గాయత్రి సంతోష్, రాపోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27




ఎంతో వైభవంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద మండపంలో కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డగోని రామలింగం, ఉత్సవాలకు సహకరించి ఆర్థిక సాయం అందజేసిన వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



చౌటుప్పల్ వార్త

## భక్తిశ్రద్ధలతో నవదుర్గ హోమం భక్తులకు అన్నదానం

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మండలం అంతట ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా పట్టణ కేంద్రంలోని వాసవి భవన్లో మండల పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం నవదుర్గ హోమం నిర్వహించారు. భక్తులు హోమంలో పాల్గొన్న అమ్మవారిని స్తుతిస్తూ కీర్తిస్తూ శాస్త్రోక్తంగా అర్చకుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. నవరాత్రుల ప్రారంభం నుండి ప్రతిరోజు అమ్మవారి వివిధ రూపాలలో అలంకరిస్తూ వివిధ రకాల హారతులతో గాజులతో అమ్మవారిని ఆర్యవైశ్యవనితలు భక్తులు కొలుచుకుంటున్నారు ప్రతిరోజు లలితా సహస్రనామ పారాయణలతో భజనలతో స్తుతిస్తున్నారు గ్రామంలోని వైశ్యులంతా ఒకే చోట అమ్మవారి సన్నిధిని నేలకొలువు దీక్ష కంకణాలు కూడా ధరించి కొలుచుకోవడం ఎంతో బాగుందని పలువురు కొని ఆడుతున్నారు. హోమాధి కార్యక్రమాల అనంతరం పట్టణ కేంద్రానికి చెందిన కర్నాటి రమాదేవి శ్రీనివాసులు దాతృత్వంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల పట్టణ ఆర్యవైశ్య మహాసభభక్తులు అధ్యక్షులు బిల్లా కంటి శ్రీకాంత్, పసునూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 30 న కొబ్బరికాయల వేలం

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27 నార్కట్పల్లి

మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయితీలో చెరువుగట్టు ఆర్చి వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు కోసం వేలంపాటను ఈ నెల 30వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి చిరుమర్తి వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్లలో పాల్గొనదల్చినవారు రూ.5.50 లక్షల డిపాజిట్ చెల్లించి టెండర్ పత్రాలు సమర్పించాలని తెలిపారు. టెండర్ దక్కించుకున్న వ్యక్తులకు ఒక ఏడాది పాటు కొబ్బరికాయలను అమ్ముకునే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## లక్ష్మమ్మకు ఘన నివాళులు

చిట్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాతృమూర్తి చెరుపల్లి లక్ష్మమ్మ ప్రథమ సందర్భంగా పలువురు నాయకులు ఆమెకు ఘన నివాళులర్పించారు. లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకట్ రెడ్డి,యం యల్ సి నెలికంటి సత్యం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, యం డి జహంగీర్, మల్లు లక్ష్మి, మాజీ యం యల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారీ ఐలయ్య,కొండమడుగు నర్సింహ,ఆశయ్య ,కందాల ప్రమీల, మల్లు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*గుండాల ,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*



గుండాల మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగ విశేషంగా, సాంప్రదాయ రీతిలో శనివారం రాత్రి జరుపుకున్నారు .ఈ పండుగలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత స్థానికుల మధ్య ఉత్సాహాన్ని పెంచారు.బీర్ల అయిలయ్య గతంలో ఇచ్చిన హామీ ప్రకారం, పండుగ వేడుకలు సౌకర్యవంతంగా, సక్రమంగా జరగేలా సీసీ రోడ్లు, వేదికలు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆడపడుచులు, యువతీ యువకులు సాంప్రదాయ నృత్యాలు, పాటలు, బతుకమ్మ చుట్టుప్రాంతాల కలరఫుల్ వేదికలు ద్వారా పండుగను ఘనంగా జరుపుకున్నారు.పంచాయతీ స్థాయిలో ఏర్పాటు చేసిన వేదికలు, సౌకర్యాలు స్థానికులకు మరింత సౌకర్యాన్ని అందించాయి.మండల పంచాయతీ అధికారులు, యువతీ సంఘాల నేతలు,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమర్థవంతమైన సహకారంలో పండగ వాతావరణం లోవేడ ...కలునిర్వహించుకున్నారు .ఇలాంటి వేడుకలు యువతలో సాంప్రదాయాలకు గౌరవాన్ని పెంచే అవకాశం ఇస్తాయన్నారు.బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో సాంప్రదాయ పండుగలను ప్రోత్సహించడానికి . ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు తో పాటు స్థానిక మహిళా సంఘాల ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 28,, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం టి ఆర్ పి నాయకులు భారీ కేక్ కట్ చేసి వట్టే జానయ్య యాదవ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి రక్తదానం నిర్వహించారు.భగవంతుడు సంపూర్ణ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు.టిఆర్ పి పార్టీని బహుజనులు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న యాదవ్,బొమ్మగాని సైదులు,ఆవుల అంజయ్య యాదవ్, బొల్లె సైదులు,మీర్ అక్బర్,చింతకాయల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ..బాధిత కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బొంతల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ పార్టీ నాయకులతో కలిసి హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఆకుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, చీమల వీరేశం, మాజీ వార్డు సభ్యుడు కాటం సత్తయ్య, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జనగాం సత్తయ్య, సీనియర్ నాయకులు బొంతల చంద్రమ్మ, ఉంగరాల పటేల్, మేడగోని సత్తయ్య, వట్టెపల్లి మల్లేష్, ముడుపు యాదిరెడ్డి, అంశల శ్రవణ్ కుమార్, గోలి సురేష్, దేశబోయిన మురళీ, గోలి అరవింద్, బొంతల నవదీప్ రెడ్డిపాల్గొన్నారు.

## దుర్గామాతకు పూజలు నిర్వహించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి

*బీబీనగర్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*



మండలంలోని బ్రాహ్మణపల్లి వెంకిర్యాల తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా నిర్వాహకులు ప్రణీత పింగల్ రెడ్డి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి. మోయిన్, ఎలుగల నరేందర్ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాత వార్త:*



మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు,బతుకమ్మ వేడుకల్లో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి పాల్గొన్నారు.

## నవ భరత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొంగర వినోద్ కుమార్ భూదాన్



*పోచంపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాత వార్త:*

మున్సిపల్ కేంద్రంలోని రేవనపల్లి గ్రామంలో నవభారత్ అసోసియేషన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కొంగరి కిషోర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొంగరి వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా బత్తుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వేముల ఎలేందర్, కోశాధికారి రచ్చ బాలరాజ్, సహాయ కార్యదర్శి ఎస్.కె షఫీ, సభ్యులు రామేశ్వర్, వేముల నరేష్, ఎస్.కె గౌస్ పాషా, బత్తుల లింగేశ్వర్, కొంగరి ప్రవీణ్, కైరం కొండ నాగరాజ్ ఎన్నుకోవడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28,ప్రభాత వార్త*

:మండల పరిధిలోనే ఇంద్రియాల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనిగారం నిరోషాకు 32 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గూగులోత్ మహిపాల్, భీమగోని రాజారాం, షేక్ రసూల్, ఎర్ర మహేందర్, రాజు, మొగిలిపాక ప్రవీణ్, జింక లక్ష్మయ్య, శ్రీకాంత్, కట్ట దేవేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు దైవ భక్తిని అలవర్చుకోవాలి

*నాగారం సెప్టెంబర్ 28 ప్రభత వార్త.*



ప్రతి ఒక్కరు భక్తి దైవ భక్తిని అలవర్చకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జానార్ధన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన కనకదుర్గా మాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దుర్గామాత కపాకటాక్షలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. భక్తులు దసరా, దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకట్‌రెడ్డి, యలకమంటి సోమయ్య, చిత్తలూరి యాదగిరి, ఎల్లయ్య, వెంకన్న, నాతి శ్రీనివాస్, మాద స్వామి, మల్లేష్, భద్రయ్య, ఆంజయ్య, శ్రీను, యాకన్న, శోభన్, మహేందర్, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**28వ వార్డు ఇన్చార్జి బిక్షం యాదవ్**



*మిర్యాలగూడ. సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని 28వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ గంగుల బిక్షం యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక 28వ వార్డులో కనకదుర్గమ్మ నవరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండా శ్రీనివాస్, పార్థు, వరుణ్, శివ, తరుణ్, రోహిత్, కార్తీక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చండి అవతారంలో వున్న అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసిన ముదిరాజ్ జిల్లా నాయకులు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 28(ప్రభాత వార్త)*



శ్రీ దుర్గ మాత శరన్నవ రాత్రోత్సవంలో 7వ రోజు అమ్మవారు శ్రీ చండి మహాదేవి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారికి కమిటీ సభ్యులు, భవాని మాలదారులు, ముఖ్య నాయకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత ముదిరాజ్ జిల్లా నాయకులు లింగంపల్లి సైదులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడి శ్రీను ముదిరాజ్, కోటిప్రసాద్, బీజేపీ మోర్చా జిల్లా నాయకులు జిన్నే అశ్విన్ ముదిరాజ్, కనుకు సాయి ముదిరాజ్, భగత్, బర్పటి కళ్యాణ్, చింటూ, మహిళ మాతలు, పిల్లలు పాల్గొన్నారు

# ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు

రిజర్వేషన్ల ప్రక్రియలో ఎవరి ప్రమేయం లేదు.

. క్యాబినెట్ ఆమోదంతోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.

మంత్రి పొన్నం ప్రభాకర్.

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*



ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలు ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలని ప్రజల్ని ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టించవద్దని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ, చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేశామని,అందులో ఎవరి ప్రమేయం లేదని, కోర్టు తీర్పులు ఎవరైనా గౌరవించాల్సిందే అన్నారు. బీసీ రిజర్వేషన్ తో ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని, రిజర్వేషన్ల పై అపోహలన్నీ తప్పుడు ప్రచారాలేనన్నారు. మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు మూసీ నదిపై అలాంటి అవగాహన లేదని ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాత మూసిగేట్లు ఎత్తడం జరిగిందన్నారు. మూసి పరిహార ప్రాంతాల్లో నివాసాల వరదలపై అప్రమత్తం చేసి 12 పునరావస కేంద్రాల ఏర్పాటు చేసి బాధితులను పునరావాస కేంద్రాలకు క్షేమంగా తరలించినట్లు తెలిపారు. బారాస బిజెపి లు బురద రాజకీయాలు మానుకొని ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలన్నారు. అంతకుముందు స్థానిక బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన బస్టాండ్ మరమత్తు పనులపై ఎమ్మెల్యే బిఎల్ఆర్ మంత్రి దృష్టి తీసుకురాగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి బస్టాండ్ మ రమత్తుల పనులు చేపట్టాలని ఆదేశించి అత్యధిక జన సామర్థం కలిగిన బస్ స్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తల కొప్పుల సైదులు, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి,25 వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బెజ్జం సాయి, చిలుకూరి బాలు, సా రెడ్డి శంకర్ రెడ్డి. శ్రీనివాస్. వెంకటేష్ గౌడ్ తదితరులున్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో బుజిలాపురంలో తొలి ప్లాంట్ ఏర్పాటు

నిర్వాహణ బాధ్యతలు మహిళా సంఘాలకే

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకుప్రభుత్వం కసరత్తు

*భువనగిరి ,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :*

మహిళలను ఆర్థికంగా బలోపేతంచేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమ అమలు కు పచ్చ జెండా ఊపింది .. సౌర శక్తి విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక ఎజెండాతో సౌరశక్తి కేంద్రాల ఏర్పాటుకు అడుగులు వేస్తున్నారు . ఇందుకు గాను తొలి విడత ప్రభుత్వం దేవాదాయ శాఖకు సంబంధించిన భూములను లీజు తీసుకునేదుకు నిర్ణయం తీసుకుంది .గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులకువివిధ రకాల ఉపాధి అవకాశాలు లభించే విధంగాబ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలను అందిస్తున్నారు. ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిపథకంలో భాగంగా సౌర శక్తి వినియోగం ప్రోత్సాంచడానికి పీఎం కుసుమ్ పథకం ప్రారంభించారు. ఈ పథకాన్ని ప్రభుత్వం మహిళా సంఘాలద్వారా అమలు చేయాలని నిర్ణయించుకుంది.వినియోగంలో లేని ప్రభుత్వ, అటవీ భూమి,దేవాదాయ, బంజర భూములు, ప్రైవేట్, లీజుభూములు ఒప్పందాలతో సౌర శక్తి విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టి సారించిన తొలుత దేవాదాయ శాఖ భూములనే లీజుకు తీసుకోవాలని అధికారులను ఆదేశించడంతో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బుజిలాపురం గ్రామంలోని శ్రీ లక్షీ ్మనరసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన ఆలయ భూములను లీజుకు తీసుకునేందుకు అంగీకారం కుదుర్చుకున్నారు .జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు భూములను సేకరించి సోలార్ ప్లాంట్ ఏర్పాట్లలల్లో నిమగ్నమయ్యారు.ఇది ఇలా ఉంటే రాష్ట్రంలోనిదేవాలయాల భూముల్లో సౌవిద్యుత్ (సోలార్ పవర్)ను ఉత్పత్తి..చేయనున్నారు. అందుకు అధికారులుప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖకు పెద్దఎత్తునభూములు ఉన్నాయి. ప్రస్తుతం 22 దేవాలయాల పరిధిలోని 719.12 ఎకరాల్లోవీటిని నెలకొల్పేదిశగాఅధికారులుకసరత్తు చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం కుసుమ్పథకం కింద సోలార్ ప్లాంట్లనునెలకొల్పి సౌర విద్యుత్తును ఉత్పత్తిచేయాలని దేవాదాయ శాఖ ప్రాథమికంగానిర్ణయించింది. ఉత్పత్తి చేసిన సౌర విద్యుత్తును సమీపంలోని విద్యుత్ ఉపకేంద్రాల (సబ్ స్టేషన్ల)తో అనుసంధానించాలనిఅధికారులు నిర్ణయించారు. అందుకు ఆభూములు సబ్ స్టేషన్లకు ఎంత దూరంలోసోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాలు ఉన్నాయో గుర్తించే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరుమండలం బుజిలాపురం గ్రామంలో ని శ్రీలక్షీ ్మనరసింహస్వామిదేవాలయ పరిధిలోని 20.33ఎకరాలకు గాను 15.33 ఎకరాల్లోప్లాంట్లను ఏర్పాటుచేయనున్నారు. ప్రస్తుతం మాత్రం 6.24 ఎకరాల్లో ప్లాంట్లను ఏర్పాటు చేసే పనులు సంబంధిత అధికారులు గుత్తేదారులతో చేయించేలా ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారు . తొలి విడత ప్రభుత్వం దేవాదాయ శాఖ సంబంధించిన 231 ఎకరాల ల్లో విద్యుత్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు కసరత్తు పూర్తి చేయడంతో పాటు అందుకు సంబంధించిన పనులు చేపట్టేందుకు టెండర్లను ఆహ్వానించారు. సదరు పనులు చేపట్టేందుకు గుత్తేదారుల సైతం ముందుకు రావడంతో త్వరలోనే పనులను ప్రారంభించే పనుల్లో నిమగ్నమయ్యారు.ప్రధానంగా రైతులు సోలార్ ప్లాంట్లనునెలకొల్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎంకుసుమ్ పథకాన్ని అమలుచేస్తోంది. వీటినిఏర్పాటుచేసుకునే రైతులకు కేంద్రం రాయితీలుఅందజేస్తుంది. ఈ పథకం కిందనే ఆలయాభూముల్లో సోలార్ ప్లాంట్లను అమలుచేయాలని దేవాదాయ శాఖ అధికారులుయోచిస్తున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే తొలి ప్రాజెక్టు బుజిలాపురంలో..జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి .నాగిరెడ్డిదేవాదాయ శాఖ భూముల్లో సోలార్ ప్లాంట్ నెలకొల్పాలనే ప్రభుత్వ లక్ష ్యంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బుజిలాపురం గ్రామంలో శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన భూమిని సేకరించడంతోపాటు సోలార్ ప్లాంట్ ఏర్పాట్లు లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టెండర్లను ఆహ్వానించడం జరిగిందన్నారు.. పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడంతో త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క ప్లాంటు నిర్వాణకు సుమారుగా మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు వినియోగించుకోవాల్సి ఉంటుందని, వీటిని నిర్వహించే మహిళా సంఘాల సభ్యులకు గ్రామ లేదా మండల సమైక్య సంఘాల నుంచి 10 శాతం నిధులను ఇప్పించేందుకు కసరత్తు పూర్తి చేయడం జరిగిందన్నారు.

## పాడి రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:*

నల్లగొండ రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం డైరెక్టర్గా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి జయశ్రీ శనివారం జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. ఆదివారం మండలంలోని పెద్దకాపర్తి శివారులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, మిఠాయి డబ్బాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆమెకు మంత్రి, ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి, కర్నాటి ఉప్పల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు గ్రామాల అభివృద్ధికి సహకారం అందించడం స్ఫూర్తి దాయకం

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉద్యోగం సాధించి తమ సొంత గ్రామ అభివృద్ధికి సహకారం అందించడం స్ఫూర్తి దాయకం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం పరిధిలో ని లావూడి తండ గ్రామంలో ఆదివారం లావుడి తండా గ్రామ ఉద్యోగ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎంత అభివృద్ధి చెందిన పుటికీ సొంత గ్రామానికి సేవ చేయాలనే సంకల్పం గొప్పది అన్నారు. అదిశగా గ్రామం నుంచి వివిధ హోదాలలో ఉద్యోగాలు చేస్తున్న అందరు గ్రామస్తుల ఆరోగ్య సంరక్షణకు కార్డియాలజి, ఆర్థో పెడిక్, జనరల్ మెడిషన్, గైనకాలజీ, ఫిజియోథరపి విభాగాల్లో ఉచిత వైద్య సేవలు అందించడం పట్ల అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘం ప్రతినిధులు విద్యా, వైద్య పరంగా సహకారం అందిస్తూ లక్షల రూపాయిలు ఖర్చుచేయడం గొప్పవిషయమన్నారు. అనంతరం ఇటీవల ఎం బీ బీ ఎస్ లో సీట్లు సాధ్నిచిన 6 గురు విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు జగన్, శ్రీకాంత్, నాగేందర్, వరలక్షి ్మ, బాలాజీ, నర్సింహ, క్రాంతికుమర్, మోహన్, భూపతి, హరీ, వెంకట్రాం, ప్రకాష్, బోజ్య, శ్రీహరి తదితరులు పాలోన్నారు.

## కార్నివాల్ ఫుడ్‌కోర్ట్‌తో ప్రయాణికులకు ఆహారం, విశ్రాంతి, వినోదం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:*

దక్షి ణ భారతదేశంలోనే అతిపెద్ద హైవే ఫుడ్‌కోర్ట్‌గా రూపుదిద్దుకున్న కార్నివాల్ ఫుడ్‌కోర్ట్ ప్రయాణికులకు రుచికరమైన ఆహారం, విశ్రాంతి, వినోదాన్ని ఒకేచోట అందించనుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన కొత్తగా నిర్మించిన కార్నివాల్ ఫుడ్‌కోర్ట్ మరియు ఉత్సవం రెస్టారెంట్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి, ఫుడ్‌కోర్ట్ లోని పలు స్టాళ్లను పరిశీలించారు. నిర్వాహకులు మంత్రి, ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహుకరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫుడ్‌కోర్ట్ కేవలం ఆహార పదార్థాలను అందించడమే కాక, ప్రాంతీయ అభివృద్ధికి దోహదం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. సాంస్కృతిక, వినోదం, విశ్రాంతి అన్ని అంశాలను ఒకేచోట అందించే విధంగా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.. ఈసందర్భంగా కార్నివాల్ ఫుడ్ కోర్ట్ స్టాళ్లను పరిశీలించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్నివాల్ యాజమాన్యం గంగ సతీష్‌రెడ్డి, బొబ్బల నర్సిరెడ్డి, గంగం ఇంద్రసేనారెడ్డి, సునీల్ కుమార్ రవీంద్రన్, తడసిన రంజిత్‌రెడ్డి, స్థానిక నాయకులు కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, కాటం వెంకటేశం, గుడిపాటి లక్షీ ్మనరసింహ, పోకల దేవదాసు, కర్నాటి ఉప్పల వెంకట్ రెడ్డి, మారగోని ఆంజనేయులు, ఓర్సు రాజ్ కుమార్, పల్లపు బుద్ధుడు, ముద్దసాని రమణారెడ్డి, కోనేటి యాదగిరి, చెరుకు స్వామి, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రం, బుస్సు శ్రీనివాస్, బోయపల్లి వెంకన్న గౌడ్, మామిడి నగేష్, నీలకంఠం లింగస్వామి, చింతకింది వెంకటేష్, సుర్కంటి సత్తిరెడ్డి, చీమల వీరేశం, జోగు చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

# హైందవ చైతన్యమే దేశ సంక్షేమం





*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

హైందవ చైతన్యమే భారతదేశ సంక్షేమమనే లక్ష్యంతో డాక్టర్ కేశవ్ రావు బలరాం హెగ్డే రాష్ట్రీయ స్వయంసేవక్ ను స్థాపించినట్లు వనవాసి కళ్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి ఆదరనియ శివరామకృష్ణ అన్నారు, ఆయన ఆదివారం సాయంత్రం నేరేడుచర్లలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా స్థానిక శ్రీవిజయదుర్గ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య వక్త గా పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత సమాజాన్ని సంఘటిత పరచడమే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని పేర్కొన్నారు, దేశభక్తి స్వదేశీ విధానము దేహనిష్టలతో కూడిన జీవన విధానం అవలంబించాలన్నారు, దేశంలో అన్ని రంగాలలో ఆర్ఎస్ఎస్ సేవలందిస్తుందని తెలిపారు, 42 అఖిలభారత క్షేత్రాలు పనిచేస్తున్నాయని, ప్రపంచంలో 47 దేశాలలో ఆర్ఎస్ఎస్ శాఖలు ఉన్నాయని, దేశంలో 85 వేల శాఖలు పనిచేస్తున్నాయని, 150 దేశాలలో ఆర్ఎస్ఎస్ తొ సంబంధాలు ఉన్నాయని వివరించారు, 2 లక్షలకు పైగా సామాజిక రంగంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు, ప్రస్తుతం దేశవ్యాప్తంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని అసుర శక్తుల నుండి దైవ శక్తిని పెంపొందించుకోవడమే నవరాత్రుల ఉత్సవాలకు నిదర్శనమని అన్నారు, బలహీనమైన సమాజం మనుగడ సాధించలేదని శక్తివంతమైన దేశంగా తయారు కావాలంటే బలమైన శక్తిగా ఎదగాలన్నారు, సైనికులే కాదు ప్రజలు కూడా శక్తివంతులుగా కావాలని పిలుపునిచ్చారు, ప్రతి గృహంలో విజయదశమి రోజు ఆయుధ పూజ చేయాలన్నారు, మొదట ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పట్టణంలోని అన్ని ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించారు, ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అంజలి స్కూల్ కరస్పాండెంట్ అలక సైదిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి, స్థానిక ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు మాశెట్టి మోహన్, పైడిమర్రి వాసు, వీరవల్లి కోటేశ్వరరావు, గరిణె సతీష్, కట్ట వెంకటరెడ్డి, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, గెల్లి శ్రీనివాసరావు, గరిణె కామేశ్వరరావు, నీలా శ్రీనివాస్, సపావత్ రాము, వెంపటి వెంకటేశ్వర్లు, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, బాలకృష్ణ, అనిల్, రాంబాబు, రమణ చారి, జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల ఇంపాక్ట్ క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవి క్లబ్ జిల్లా ఇన్ చార్జి కందిబండ శ్రీనివాసరావు, ఇంజమూరి రాములు, ఆకుల జగతయ్య, పోలిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వెన్నముద్దల బతుకమ్మ ఉత్సవములు



*మేళ్లచెర్వు సెప్టెంబర్ 28 ప్రభాత వా*

స్థానిక దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో శ్రీ వీరబ్రంహేమ్మద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణ, గ్రామ పంచాయతీ ఆవరణలో శ్రీనగర్ కాలనీలో ప్రియానగర్ కాలనీలో మండలములోని అన్ని గ్రామాలలో ఆదివారం వెన్నముద్దల బతుకమ్మ ఉత్సవములు ఘనంగా జరిగాయి. బతుకమ్మ తల్లికి నువ్వులు, బెల్లం నైవేద్య ఆరగింపు చేశారు. మేళ్ల తాళములతో భజన కోలాటములతో స్థానిక చెర్వులలో నిమిజన కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీదేవి అమ్మ వారికి వైభవంగా పుష్పాభిషేకములు



*మేళ్లచెర్వు, సెప్టెంబర్ 28 ప్రభాతవా*

స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయంలో ఆదివారం దసరా నవరాత్రుల ఉత్సవముల 7వ రోజు కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు శ్రీ మహా చండీదేవి అలంకారంతో భక్తులకు దర్శనం యిచ్చారు. అమ్మవారికి పుష్పాభిషేకములు, సామూహిక కుకమార్చనలు, మగళహారతులు, లడ్డులు, పులిహాం నైవేదేద్యం ఆరగింపుచేశారు. అన్నప్రసాదవితరణ దైవనామస్మరణ భజనలు వైభవంగా జరిగాయి. శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి, శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీ కోదండ రామాలయంలో దసరా నవరాత్రులు 7వ రోజు ఉత్సవములు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములలో చండీ ఉపాసకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ లలితా ఉపాసకులు యాతవాకిళ్ల భాను కిరణ్ శర్మ, విద్యా ఉపాసకులు వీణాసాయి శ్రీనివాస వెంకటరామ శర్మ, కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన క్రిష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లురి వాసుదేవా చార్యులు భట్టర్ శేషు స్వర యాజి వెంకట నారాయణ వామ శివాచార్య, మారేపల్లి పవన్కుమారా చార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చేపల చెరువులో విష ప్రయోగం చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం పింజరమడుగు చిన్న చెరువులో విష ప్రయోగం చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని మత్స్య సహకార సొసైటీ సభ్యులు ఆదివారం డిమాండ్ చేశారు. రెండో రోజు చెరువు వద్ద మృతి చెందిన చేపలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పెంపకం చేస్తున్న చేపలను కొందరు కక్షపూరితంగా చేపల చెరువులో మందు కలిపేరన్నారు. ప్రభుత్వం స్పందించి తమ ను ఆదుకోవాలని వారు కోరారు.

## ఆర్కేపురం రోడ్డుపై చేరుతున్న డ్రైనేజీ నీరు

*కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం రామకృష్ణాపురంలో డ్రైనేజీ నీరు రోడ్డు పైకి చేరుతుందని దా ని కారణంగా రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆదివారం వాపోయారు. అటు రోడ్డుపై బురద పేరుకుపోవడం తో దోమలకు నిలయంగా మారి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని పేర్కొన్నారు. డ్రైనేజీ కాలు వలు నిర్మాణం చేపట్టాలని అనేకమార్లు సంబంధిత అధికారులను విన్నవించిన ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికైనా ఈ విషయమై దృష్టి సారించి అధికారులు, పంచాయతీ కార్యదర్శి స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని యెడల ఆందో ళన చేస్తామని వారు హెచ్చరించారు.

## నేడు కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజన సభ సమావేశం



*కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :*

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణం లో మహాజనసభ సమావేశం ను సోమ వారం ఉదయం 11 గంటలకు నిర్వహి స్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయ ల వీరభద్రం, సొసైటీ కార్యదర్శి గాదె నాగ య్య ఆదివారం తెలిపారు. సమావేశంలో అంచనా బడ్జెట్ ,ఆడిట్ రిపోర్ట్ ను ఆమోదించటం జరుగుతుందన్నారు. సంఘ సభ్యులు సకాలంలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు సముచిత స్థానం కల్పించాలి

*కొండమల్లేపల్లి,28 సెప్టెంబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండలంలో గత రెండు రోజులుగా వివిధ సామాజిక మాద్యమాల్లో వస్తున్న రిజర్వేషన్ల ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉందని పేర్ల జితేందర్ అన్నారు. మండల పరిధిలో 9ఎంపిటిసి స్థానాలు ఉంటే, వీటిలో ఏ ఒక్కటికూడా ఎస్సీలకు లేకపోవడం ,అదేవిదంగా 28 సర్పంచుల స్థానాలలో కేవలం 3 స్థానాలు మాత్రమే కేటాయిస్తుండటం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం 15శాతం రిజర్వేషన్ను ఎస్సీలు పొందుతుండగా, మండల పరిధిలోని అధికారులు ఈ విషయాన్ని విస్మరించవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మండల జనాభాలో రెండోస్థానంలో ఉన్న ఎస్సీలకు రాజకీయంగా తగిన స్థానాలు రిజర్వ్‌చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఎస్సీలు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తారన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన రామడుగు వాసి.

*హాలియా ప్రభాతవార్త సెప్టెంబర్ 28*



అనుముల మండలం రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి రవీందర్ రెడ్డి, గీత దంపతుల కుమారుడు బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి గ్రూప్1 లో డీఎస్పీగా ఎంపికయ్యారు. ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని శిల్ప కళావేదికలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శాంతన్ కుమార్ నియామక పత్రం అందుకున్నారు. వీరిని కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు శాలువాతో సత్కరించి అభినందించారు. రవీందర్ రెడ్డి ప్రస్తుతం ఏసీపీ సైబర్ క్రైమ్ బ్రాంచ్ సైబరాబాద్ విధులు నిర్వహిస్తున్నారు. శాంతన్ కుమార్ రెడ్డి గ్రూప్1 కు ఎంపికకావడం పట్ల గ్రామ ప్రజలు, బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వేపలసింగారంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 28,ప్రభాత వా*

మ్తండలంలోని వేపలసింగారం గ్రామం మిట్ట గూడెం లోని ప్రాథమిక పాఠశాలలో గత వారం రోజులుగా బతుకమ్మ వేడుకలను మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మై హోమ్ సిమెంట్ పరిశ్రమ ప్లాంట్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలో పాల్గొని ఆడి పాడారు. కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నెం శిరీషా కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి ,నంది రెడ్డి, సైదిరెడ్డి ,సామల హరిలీల, బ్రహ్మారెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.